Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 149 | హైదరాబాద్ | బుధవారం 22 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# నేటి నుంచి ఆర్టీసీ సమ్మె

## ప్రభుత్వంతో జేఏసీ చర్చలు విఫలం

తప్పని పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నాం: జేఏసీ నేత వెంకన్న

సర్కార్‌కు నాలుగు వారాల గడువు ఇవ్వాలని కోరిన ఐఏఎస్‌ల కమిటీ

జేఏసీ నేతలు ససేమిరా.. సమ్మెకు వెళ్తామని స్పష్టీకరణ

ప్రధాన డిమాండ్లకైనా హామీ ఇవ్వకపోవడంపై అసంతృప్తి

మంగళవారం అర్ధరాత్రి మొదటి షిఫ్టు నుంచే సమ్మె షురూ

**తమ డిమాండ్లలో ఒక్కటైనా కొత్తవి కావని, గతంలో ఇప్పటి ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలేనని ఉద్ఘాటించారు. కనీసం ప్రధాన డిమాండ్లకైనా పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ.. అవి కూడా సాకారం కాలేదని వాపోయారు. తమ 32 డిమాండ్లు సాధించే వరకు సమ్మె కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. సర్కార్ కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.**

హైదరాబాద్, ఏప్రిల్ 21: రాష్ట్రప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ నేతలు జరిపిన చర్చలు విఫలమయ్యా యి. దీంతో మంగళవారం అర్ధరాత్రి మొదటి షిఫ్ట్ నుంచి సమ్మెకు దిగనున్న ట్లు జేఏసీ ప్రకటించింది. కార్మికుల సమస్యల పరిష్కారంపై ఐఏఎస్ అధికారుల కమిటీ సచివాలయంలో మంగళవారం రాత్రి వరకు జేఏసీ నేతలతో భేటీ అయిం ది. సర్కార్‌కు 4 వారాల సమయమివ్వాలని ఆర్టీసీ జేఏసీకి కమిటీ ప్రతిపాదించింది. సమ్మెను కూడా విరమించుకోవాలని విజ్ఞప్తి చేసింది. అందుకు ససేమిరా అన్న

- మిగతా 2వ పేజీలో



# ప్రధాని మోదీ టెర్రరిస్ట్

ప్రత్యర్థులను ఎల్లప్పుడూ బెదిరించాలని చూస్తారు

అందుకు.. ఐటీ ,ఈడీ, సీబీఐని అడ్డంపెట్టుకుంటారు


చెన్నైలో ఏఐసీసీ చీఫ్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు

పెద్ద ఎత్తున రాజకీయ దుమారం.. బీజేపీ నేతల ఆగ్రహం

తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఖర్గే వివరణ

చెన్నై, ఏప్రిల్ 21: ప్రధాని నరేంద్ర మోదీ ఒక టెర్రరిస్ట్ అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రత్యర్థులను బెదిరించాలని చూస్తారని ఆరోపించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల చివరిరోజు ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీతో అన్నాడీఎంకే పొత్తు పెట్టుకోవడాన్ని ఆయన తీవ్రంగా

- మిగతా 2వ పేజీలో



# నేడు చర్చలు?

- అమెరికా, ఇరాన్ మధ్య రెండో విడత భేటీ?
- ఇస్లామాబాద్‌కు బయల్దేరిన ఇరు దేశాల బృందాలు: పాక్
- ఇరాన్‌కు వేరే మార్గం లేదు.. చర్చలకు రావాల్సిందే: ట్రంప్
- చర్చలకు వచ్చే ప్రసక్తే లేదు: ఇరాన్
- రేపు రాత్రితో సీజ్‌ఫైర్
- ఒప్పందం గడువు పూర్తి
- చర్చల అంశం తేలకపోవడంతో అంతర్జాతీయంగా ఉత్కంఠ

టెహ్రాన్/ ఇస్లామాబాద్/ వాషింగ్టన్, ఏప్రిల్ 21: అమెరికా– ఇరాన్ మధ్య శాంతి చర్చలపై ఎడతెగని ఉత్కంఠ కొనసాగుతున్నది. దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించేందుకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మధ్య వర్తిత్వంతో ఇస్లామాబాద్ వేదికగా రెండో విడత చర్చలు జరగాల్సి ఉండగా, చర్చలపై సందిగ్ధత నెలకొన్నది. అమెరికా నుంచి ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం, ఇరాన్ నుంచి పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ ఘాలిబఫ్

- మిగతా 2వ పేజీలో



# పటాకుల తయారీ కేంద్రంలో పేలుడు

కేరళలోని ముండతికోడ్‌లో ఘటన

13 మంది మృతి.. 40 మందికి పైగా గాయాలు

ఆసుపత్రికి తరలింపు.. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమం

ఘటనపై సీఎం విజయన్ దిగ్భ్రాంతి

త్రివేండ్రం, ఏప్రిల్ 21: తమిళనాడులోని విరుదునగర్ జిల్లాలోని ఓ పటాకుల తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి 25 మంది కార్మికులు మృతిచెందిన ఘటన మరువకముందే కేరళలో మరో ప్రమాదం సంభవించింది. మంగళవారం మధ్యాహ్నం కేరళలోని త్రిస్సూర్ జిల్లా ముండతికోడ్‌లోని పటాకుల తయారీ కేంద్రంలోనూ పేలుడు జరిగింది. పేలుడు ధాటికి మృతదేహాలు

- మిగతా 2వ పేజీలో

# నీలా తొక్కుకుంటూ రాలే



కిందిస్థాయి నుంచి ఎదిగిన

అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్న సర్కారు

సీఎంగా రేవంత్.. కేసీఆర్ పుణ్యమే

కేసీఆర్ సభ ఉద్యమాన్ని తలపించింది

రెండుసార్లు సీఎంగా తెలంగాణను మెదటి స్థానంలో నిలిపారు

బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి

జగిత్యాల, ఏప్రిల్ 21: అంద రినీ తొక్కుకుంటూ ఇక్కడిదాకా వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, కానీ తాను అతనిలా కాకుండా కిందిస్థాయి నుంచి ఎదిగానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. రేవంత్‌కు తొక్కడమే తెలుసని, ఆయన ఎంత మందిని చైర్మన్లను చేశా రో చెప్పాలని, తాను ఎంతో మందిని చైర్మన్లను చేశానని తెలిపారు. రాష్ట్రానికి పట్టిన శని రేవం త్‌రెడ్డి అని.. అది తొలగిపోవాలని అన్నారు. జగిత్యాలలో కేసీఆర్ బహిరంగసభ తెలంగాణ ఉద్య మాన్ని తలపించిందని, రెండుసార్లు ముఖ్యమంత్రిగా దేశంలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారని వెల్లడించారు. ఇప్పుడు ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి ఉన్నాడంటే అది కేసీఆర్ పుణ్యమేనని, రేవంత్ రాష్ట్రంలో అన్ని వ్యవస్థ లను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. మం గళవారం జగిత్యాలలోని

- మిగతా 2వ పేజీలో

# కేసీఆర్, రేవంత్ చర్చకు సిద్ధమా?



వారు రాష్ట్రాన్ని పీల్చి పిప్పిచేశారు..

23న జన్ ఆక్రోష్ పాదయాత్ర

జీహెచ్ఎంసీ ఆఫీసు నుంచి ఇందిరా పార్క్ వరకు

బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 21: కేంద్రం కరెంట్ మోటార్లకు మీటర్లు పెట్టమంటే అడ్డుకున్నామని కేసీఆర్ అబద్ధాలు చెబుతున్నారని, ఈ విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు సవాలు విసిరారు. బీఆర్ఎస్ పాలనలో లక్షల కోట్ల అప్పులు పెట్టార ని, కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని పీల్చి పిప్పిచేశాయంటూ ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వ అప్పులపై, సీఎం రేవంత్‌రెడ్డి చెప్పే లెక్కలపై కూడా తాను బహిరంగ చర్చకు సిద్ధమని వారికి ఆయన సవాల్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగిత్యాలలో బీఆర్ఎస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాంగ్రెస్ సభలో కేసీఆర్, రేవంత్‌రెడ్డి మాటల్లో భయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఒకరు 'నేను మళ్లీ అధికారంలోకి వస్తాను' అంటున్నారు, మరొకరు 'ఇవ్వాల్టి పరిస్థితి మారుతుంది' అంటున్నారని, కానీ జగిత్యా ల, భూపాలపల్లి సభల్లో ఇద్దరు నేతలు కూడా బీజేపీని టార్గె ట్ చేయడం వాళ్లలో ఉన్న భయాన్ని స్పష్టంగా బయటపెడుతోందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వ మే అన్న వాస్తవం వాళ్లను కలవరపెడుతోందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీల్లో లోపాలు జరిగాయని మేం గతంలోనే ప్రశ్నించామని, సీబీఐ విచారణ జరపా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామన్నారు. కానీ రేవంత్ సర్కార్ ఇప్పటికీ పూర్తిస్థాయి విచారణ కోరడం లేదని.. కేసీఆర్, రేవంత్ మధ్య పరస్పర రక్షణ

- మిగతా 2వ పేజీలో



## రాహుల్ స్థానం కోసం

# రేవంత్ తాపత్రయం

డీలిమిటేషన్ బిల్లను అడ్డుకుని దక్షిణాదికి అన్యాయం చేసింది రేవంత్, స్టాలినే

రేవంత్ రెడ్డి, స్టాలిన్ లపై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్

(వకుళాభరణం భానుప్రకాష్
ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 21

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్థానాన్ని ఆక్రమించాలని తాపత్రయపడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

- మిగతా 2వ పేజీలో

# ఆర్టీసీ సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

జేఏసీ, ఇక తదుపరి కార్యాచరణ సమ్మె మాత్రమేనని స్పష్టం చేసింది. భేటీ అనంతరం ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. థామస్‌రెడ్డి సచివాలయంలోని మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడారు. తమ సమస్యలన్నింటినీ ఐఏఎస్ అధికారుల కమిటీకి వివరించామని, కమిటీ తమ డిమాండ్లను సావధానంగా విన్నదని వివరించారు. కమిటీ మరో నాలుగు వారాల గడువు కోరగా, తాము కుదరదని తేల్చిచెప్పామని వెల్లడించారు. గతేడాది మే నెలలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఓ భేటీ జరిగిందని, నాడు మంత్రి ప్రభుత్వానికి గడువు ఇవ్వాలని కోరారని, ఆ గడు వు ముగిసి కూడా ఏడాది పూర్తయిందని గుర్తుచేశారు. తమ డిమాండ్లలో ఒక్కటైనా కొత్తవి కావని, గతంలో ఇప్పటి ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీలేనని ఉద్ఘాటించారు. కనీసం ప్రధాన డిమాండ్లకైనా పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ.. అవి కూడా సాకారం కాలేదని వాపోయారు. తమ 32 డిమాండ్లు సాధించే వరకు సమ్మె కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. సర్కార్ కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. కార్మికులు ధైర్యంగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**ప్రయాణికులకు ఇబ్బందులు..**

సమ్మె కారణంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్ వంటి నగరాల్లో సామాన్య ప్రజలు, విద్యార్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా వాహనదారులు ఛార్జీలు పెంచే అవకాశం ఉంది.

**అధికారుల కమిటీ..**

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గతంలో ఐఏఎస్ అధికారుల కమిటీని నియమించింది. కమిటీ ఈమేరకు ఉద్యో గుల సమస్యలపై అధ్యయనం చేసి సర్కార్‌కు సిఫార్సులు చేయాల్సి ఉంది. కమిటీలో సీఎస్, రవాణా, రహదారులు, భవనాలశాఖ చైర్మన్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ సభ్యుడు, సీఎస్, ఆర్థికశాఖ సభ్యుడు, వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, టీజీఎస్ఆర్టీసీ సభ్యుడు కన్వీనర్ సభ్యులు. ఈ కమిటీ అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి, నాలుగు వారాల వ్యవధిలోపు ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించాల్సి ఉంది. సమస్యల పరిష్కారానికి జేఏసీకు నాలుగు వారాల గడువు కోరగా జేఏసీ నేతలు తిరస్కరించారు.

# నేడు చర్చలు?

(మొదటి పేజీ తరువాయి)

బృందం ఇస్లామాబాద్‌కు బయల్దేరాయని పాకిస్థాన్ స్పష్టం చేసింది. చర్చల కోసం ఇస్లామాబాద్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రకటించింది. జేడీ వాన్స్ బృందం పాక్ ప్రయాణానికి సిద్ధంగా ఉందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించినప్పటికీ, శాంతిచర్చలపై ఇరాన్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల కాలేదు. బుధవారం రాత్రితో అమెరికా ఇరాన్ మధ్య రెండువారాల తాత్కాలిక కాల్పుల విరమణ (సీజ్‌ఫైర్) గడువు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య చర్చలు ఉంటాయా.. లేదా అనే అంశం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.

**సమయం లేదు: ట్రంప్**

శాంతిచర్చలకు రావడం తప్ప ఇరాన్‌కు మరో దారి లేదని, వారు చర్చలకు వచ్చినా, రాకున్నా తమకు మాత్రం కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించే ఆలోచనే లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తేల్చిచెప్పారు. ఇరాన్ నాయకత్వం కోరుకుంటే, స్వయంగా తానే ఆ దేశ బృందంతో భేటీ అవుతానని సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. ఆ దేశం మాట వినకుంటే, ఆ దేశంపై బాంబు దాడులు తప్పవని హెచ్చరించారు. అమెరికా సైన్యం ఇప్పటికే అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నదని, తాను ఆదేశిస్తే తిరిగి యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

**దిగ్బంధాన్ని సహించం : ఘాలిబఫ్**

ఇస్లామాబాద్ వేదికగా జరగాల్సిన రెండో విడత శాంతి చర్చలకు ఇరాన్ ఇప్పటికీ మెత్తబడలేదు. చర్చలకు ఆ దేశం ససేమిరా అంటున్నది. అమెరికా విధిస్తున్న అలవిగాని షరతులు, తమ ఓడరేవులు, హోర్ముజ్ జలసంధి దిగ్బంధం తమను బాధించిందని స్పష్టం చేసింది. ఈ పరిణామాలపై పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబఫ్ మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమను బెదిరించలేరని, చర్చలకు అంగీకరించే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఒకవైపు చర్చలకు ఆహ్వానిస్తూనే, మరోవైపు అమెరికన్ సైన్యం తమ నౌకలపై దాడులు చేయడమేంటని నిలదీశారు. టెహ్రాన్ లొంగిపోయేలా ఒత్తిడి చేసి, యుద్ధం ముగించేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. అలాగే, ప్రభుత్వ అధికార ప్రతినిధి ఫాతిమా స్పందిస్తూ.. తమ చేతులు తుపాకీ ట్రిగ్గర్ మీదనే ఉన్నాయని, అమెరికా బెదిరింపులకు తాము లొంగేది లేదని తేల్చిచెప్పారు.



# పటాకుల తయారీ కేంద్రంలో పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

ఛిన్నాభిన్నమై చెల్లాచెదురుగా సమీపంలోని పొలాల్లో పడిపోయాయి. ప్రమాదంలో 13 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 40 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. రెస్క్యూ సిబ్బంది క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వీరిలో ఐదుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ఈ తయారీ కేంద్రం సుమారు ఐదెకరాల విస్తీర్ణంలో పొలాల మధ్య ఉంది. పేలుడు శబ్దం కొన్ని కిలోమీటర్ల దూరం వరకు వినిపించింది. పేలుడు ధాటికి చుట్టుపక్కల ఉన్న ఇళ్ల అద్దాలు పగిలిపోయాయి. దట్టమైన పొగ కారణంగా స్థానికులు ఇబ్బంది పడ్డారు. అగ్నిమాపక సిబ్బంది కొన్ని గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. కేరళ విపత్తు నిర్వహణ సంస్థ మృతదేహాలను గుర్తించే పనిలో పడింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అక్కడి యంత్రాంగం చెబుతోంది. త్రిస్సూర్ ప్రాంతంలో త్వరలో జరిగే పూరం పండుగ కోసం కార్మికులు పటాకులు తయారు చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకున్నది. ప్రమాదంపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి నిపుణులైన వైద్యులను రప్పించాలని సూచించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ప్రమాదంపై కలెక్టర్ శిఖా సరేంద్రన్ మేజిస్ట్రేట్ విచారణకు ఆదేశించారు. ముండతికోడ్ పోలీసులు కూడా దర్యాప్తు వేగవంతం చేశారు. ప్రమాదం సంభవించడానికి గల కారణాలపై విచారిస్తున్నారు.

# నీలా తొక్కుకుంటూ రాలే

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కేసీఆర్ రైతులకు రైతుబంధు ఇచ్చి ఆదుకుంటే.. రేవంత్‌రెడ్డి మూ డు పంటలకు రైతుభరోసా ఎగ్గొట్టారని విమ ర్శించారు. పంటల బీమా పథకం ఊసే లేదని, భూమి లేని వారికి ప్రోత్సాహకం ఇస్తామని మరిచారని, కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం కూడా ఇస్తామని చెప్పి అమలు చేయ డంలేదని, పెండ్లి నాటికి ఇవ్వాల్సింది ప్రసూతి నాటికి కూడా ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. కేసీఆర్ కిట్ పేరు నచ్చకపోతే ఇందిరమ్మ పేరుతో అమలు చెయ్యాలని హితవుపలికారు. రాష్ట్ర ప్రభుత్వం తనవంతు వాటా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇవ్వకపోవడంతో కేంద్ర నిధులు వెనక్కి మళ్లాయని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలి.. అంటు న్నామే తప్ప తాము రేవంత్ కీడు కోరడంలేదని, ప్రజలు పాలన మార్పు కోరుతున్నారని వెల్లడిం చారు. వాస్తవాలు మాట్లాడితే కేసీఆర్‌ను ఉరి తీస్తావా అని ప్రశ్నించారు. మేడిగడ్డ బరాజ్ కుం గిపోయి 30 నెలలు అయ్యిందని, రేవంత్‌రెడ్డి ఇప్పుడు నిద్ర లేచినట్టు నటిస్తున్నారని మండి పడ్డారు. మరమ్మతులు చేస్తే కేవలం రూ.400 కోట్లు అవుతాయని, ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ మర్మతులు చేపట్ట లేదని, కేసీఆర్‌ను దోషిని చేయడానికే జాప్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తుమ్మడిహెట్టి వద్ద బరాజ్ నిర్మిస్తామని ఎన్నికల ప్రణాళికలో పేర్కొని ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి సుమారు 1,000 టీఎంసీల నీరు లభిస్తుందని కాళేశ్వరం ప్రాజె క్టును నిర్మించారని, వాతావరణం అనుకూలించ కపోతే ఉత్తర తెలంగాణ ఎడారిగా మారితే దాని కి రేవంత్‌రెడ్డి బాధ్యుడు కాదా అని నిలదీశారు. ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని రేవంత్ ఓటుకు నోటు తెరపైకి తీసుకొచ్చారని విమర్శించారు.

**నా ప్రజా జీవితం తెరిచిన పుస్తకం**

తన ప్రజా జీవితం తెరిచిన పుస్తకమని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. 1981లో పంచాయతీ సమితి అధ్యక్షుడిగా



ఎన్నికయ్యానని, నాడు 13 మంది కాంగ్రెస్‌లో చేరితే తాను ఒక్కడినే పార్టీ మారలేదని గుర్తుచేశారు. నాదెండ్ల భాస్కర్‌రా వును మంత్రి పదవి నుంచి తొలగించడం సరికా దని ఇందిరాగాంధీ సైతం అండగా నిలిచారని తెలిపా రు. తాను కూడా మంత్రి పదవికి రాజీనా మా చేశానని తెలిపారు. తనను ఎవరూ తొలగి ంచలేదని, రేవంత్ ఈ విషయాలు తెలుసుకొని మాట్లాడాలని హితవుపలికారు. 2014లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తాను ఒక్కడినే గెలిచానని, 2019లో శాసన మండ లిలో ఒంట రిగా పోరాటం చేశానని, పార్టీ మా త్రం మారలేదని వివరించారు. తాను ఏనాడూ పదవులు ఆశించలేదని వెల్లడించారు. తెలంగా ణ రాష్ట్రం లో అత్యధికంగా ద్వితీయ శ్రేణి నాయ కత్వం ఎదిగింది జగిత్యాలలోనేనని పేర్కొన్నారు.

**మేడిగడ్డ మరమ్మతులపై చిత్తశుద్ధి ఉందా?**

మేడిగడ్డను ఏం చేయాలనుకుంటున్నారో చెప్పాలని, బరాజ్ మరమ్మతుపై చిత్తశుద్ధి ఉం దా అని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. మేడిగడ్డ పునర్నిర్మాణం కేసీఆర్‌తోనే సాధ్యమని పేర్కొ న్నారు. చెరువులు అక్రమిస్తే తొలగిం చాలని, కానీ పేదల ఇళ్లు కూల్చడం సరికాదన్నారు. మూసీ ప్రక్షాళన చేయాలని, సుందరీకరణ కాదని, ప్రజా పాలన నెపంతో ప్రజలను వంచిచే ప్రయ త్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభు త్వం మంచి పాలన అందిస్తే.. ఆర్టీసీ కార్మి కులు సమ్మె ఎందుకు చేయబోతున్నారో చెప్పా లని డిమాండ్‌చేశారు. సింగరేణి కార్మికులు, కాంట్రా క్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, హోమ్ గార్డ్స్ ఇలా అన్ని వర్గాల ప్రజలు అభద్రతలో ఉన్నా రని పేర్కొన్నారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ ఏమైందని, రాష్ట్రంలో ఏం జరుగు తున్నదో రాహుల్‌గాంధీకి కనపడుతలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ జీవన్‌రెడ్డికి 14 సార్లు టికెట్ ఇచ్చిందంటున్నారని, సమర్థత లేకుండా నే ఇచ్చారా అని ప్రశ్నించారు. 1996 ఉప ఎన్ని కలోనే 73 శాతం ఓట్లు సాధించానని, ఎ మ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా కాలుకు బల పం కట్టుకొని తిరిగి ఎందుకు గెలిపించ లేకపో యావని నిలదీశారు. కేసీఆర్ మాత్రమే రాష్ట్రా నికి శ్రీరామ రక్ష అని, కాంగ్రెస్‌లో ఎప్పు డూ ఏమవుతున్నదో తెలియదని జీవన్‌రెడ్డి పేర్కొ న్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్వీర్యం అవు తున్నదన్నారు. యావత్ తెలంగాణ సమాజం కేసీఆర్ మాటలు వినేందుకు టీవీల ముందు కూర్చున్నదని వెల్లడించారు. కేసీఆర్ సభను అడ్డుకునేందుకు ఎన్ని కుట్రలు చేసినా, సభ విజయవంతమైందన్నారు. వేం నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఏం సేవ చేశాడని, తాను ఏనా డు మంత్రి పదవి కోసం అధిష్ఠానం వద్దకు వెళ్లలేదని పేర్కొన్నారు. ఆత్మగౌరవం.. ఆత్మ అభిమానం కోసం బయటకు వచ్చానని స్పష్టం చేశారు. చంద్రబాబు స్కెచ్‌తోనే రేవంత్‌రెడ్డి కాం గ్రెస్‌లో చేరాడని, పదవుల వెంట వెంపర్లాడేది తాను కాదని, రేవంత్‌రెడ్డేనని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఎంత మందిని చైర్మన్లను చేశారని ప్రశ్నించారు. రేవంత్ కాంగ్రెస్‌ను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చారని విమర్శించారు. సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ దావా వసంత, మార్క్‌ఫెడ్ లోక బాపురెడ్డి, మాజీ జడ్పి వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ టెర్రరిస్ట్

(మొదటి పేజీ తరువాయి)

తప్పుబట్టారు. ద్రవిడ ఉద్యమ నేత అన్నాదురై ఆశయాలకు విరుద్ధంగా ఆ పార్టీ మోదీతో అంటకాగు తున్నదని విమర్శించారు. బీజేపీ నేతలకు సమానత్వం అంటే నచ్చదని, సామాజిక న్యాయంపై విశ్వాసం లేదని ఆరోపించారు. అలాంటి పార్టీతో అన్నాడీఎంకే పొత్తు ఏంటని ప్రశ్నించారు. తమిళ ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో అన్నాడీఎంకే విఫలమైందని దుయ్యబట్టారు. ఆ పార్టీ ఇప్పుడు బీజేపీకి బానిసగా మారిందని ఆరోపించారు. బీజేపీతో చేతులు కలపడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని అభిప్రాయ పడ్డారు. రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోయిన తర్వాత, జాతిని ఉద్దేశించి ప్రసంగించడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఎన్నికల కమిషన్ బీజేపీకి అనుబంధ సంస్థలా పనిచేస్తోందని విమర్శించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజనను తన చేతుల్లోకి తీసుకోవాలని ప్రధాని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ అడ్డుపడుతున్నదని మోదీ అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. తాము ఆ బిల్లుకు గతంలోనే పూర్తి మద్దతు ఇచ్చామని గుర్తుచేశారు. గడిచిన 12 ఏళ్లుగా మోదీ దేశ ప్రజలకు చేసిన మేలేమీ లేదని విమర్శించారు. ప్రధాని ఒక అబద్ధాల కోరు అని ధ్వజమెత్తారు. ఆయన మనుస్మృతిని నమ్ముతారని, మహిళలకు, పేదలకు వ్యతిరేకమని ఆరోపించారు. తమిళనాడు హక్కుల కోసం పోరాడే కాంగ్రెస్ -డీఎంకే కూటమికే ప్రజలు ఓటు వేయాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే సామాజిక న్యాయం, లౌకికవాదం సాధ్యమవుతా యని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే కూటమికి అండగా నిలవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

**బీజేపీ నేతల ఆగ్రహం**

ప్రధాని మోదీ టెర్రరిస్ట్ అని మల్లికార్జున ఖర్గే పేర్కొనడంపై బీజేపీ నేతలు భగ్గుమన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పందిస్తూ.. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానిని ఉగ్రవాది అని సంబోధించడం సిగ్గుచేటని మండిపడ్డారు. వ్యాఖ్యల ద్వారా దేశ ప్రజలను అవమానించారని, తక్షణమే ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ స్పందిస్తూ.. అర్థవంతమైన చర్చలు చేయలేకనే కాంగ్రెస్ నేతలు ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ జాతీయ ప్రతినిధి సంబిత్ పాత్రో స్పందిస్తూ.. ఖర్గే వ్యాఖ్యలు కాంగ్రెస్ నీచమైన మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. ఏఐసీసీ రాహుల్ ప్రోద్బలంతోనే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి, ఖర్గే ఓర్వలేకనే తిడుతున్నారని విమర్శిం చారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చే చరిత్ర కాంగ్రెస్‌దేనని ఎద్దేవా చేశారు.

**వ్యాఖ్యల వక్రీకరణ: ఖర్గే**

తన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా దు మారం చెలరేగడంతో ఖర్గే తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. తాను మోదీని టెర్రరిస్ట్ అని అనలేదని, తన వ్యాఖ్యల వక్రీకరణ జరిగిందని తెలిపారు. మోదీ ఎల్లప్పుడూ రాజకీయ పార్టీలను, ప్రజలను టెర్రరైజ్ చేస్తారని చెప్పడమే తన వ్యాఖ్యల్లోని ఉద్దేశమని తెలిపారు. ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రత్యర్థులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వా మ్యాన్ని దెబ్బతీస్తున్నారని మాత్రమే తాను వ్యాఖ్యానించానంటూ వివరణ ఇచ్చారు.

## బెంగాల్‌లో ఏటా లక్ష ఉద్యోగాలిస్తాం: అమిత్ షా హామీ

పశ్చిమ బెంగాల్‌ను చొరబాటుదారులు లేని రాష్ట్రంగా మార్చేందుకు ఈ ఎన్నికలు ప్రజలకు లభించిన ఓ అవకాశమని, తాము అధికారంలోకి వస్తే ప్రతిభ ఆధారంగా ఏటా యువతకు లక్ష ఉద్యోగాలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. శాల్‌బనీ, పశ్చిమ బర్ధమాన్‌లోని కుల్టీల్లో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన ప్రసం గించారు. 'ఒకప్పుడు ఇనుప ఖనిజ ఉత్పత్తికి కేంద్రంగా కుల్టీ ఉండేది. కానీ మమతా బెనర్జీ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేశారు. మేం అధికారంలోకి వస్తే కుల్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం. అక్రమ మైనింగ్‌ను అరికట్టి ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని సృష్టిస్తున్న స్పాంజ్ ఐరన్ ఉత్పత్తిపై నిషేధం విధిస్తాం. బెంగాల్‌లో కొత్తగా పుట్టుకొస్తున్న సిండికేట్, మాఫియా, గూండా రాజ్యానికి ముగింపు పలుకుతాం. ఓ నిర్దిష్ట వర్గానికి చెందినవారు ఒకేసారి 4 పెళ్లిళ్లు చేసుకోకుండా అరికట్టేందుకు రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తాం. మేం రామ మందిరం నిర్మిస్తే.. మమత సన్నిహితుడు హుమాయూన్ కబీర్.. బాబ్రీ మసీదు కట్టేందుకు యత్నిస్తున్నారు. భారత్‌లో అంతర్భాగమైన బెంగాల్‌లో బాబ్రీ మసీదును నిర్మించాలని ఎవరనుకున్నా సహించేది లేదు' అని అమిత్ షా హెచ్చరించారు. దశాబ్దాలుగా ఉన్న గూర్ఖా సమస్యను ఆరు నెలల్లోగా పరిష్కరిస్తామని దార్జిలింగ్‌లోని కుర్సియాంగ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన హామీ ఇచ్చారు.

# రాహుల్ స్థానం కోసం రేవంత్ తాపత్రయం

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. అందులో బాగంగానే డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని అన్నారు. జమిలి ఎన్నికలొస్తే తెలంగాణలోనూ బీజేపీ విజయం తథ్యమని రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందన్నారు. మంగళవారం కరీంనగర్ లో మీడియాతో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుపై బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, స్టాలిన్ లపై మండిపడ్డారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను అడ్డుకుని ఏదో గొప్ప పని చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ప్రజలంతా రేవంత్ ను ఛీదరించుకుంటున్నారనే సంగతి మర్చిపోయారు. కనీసం ఇంటెలిజెన్స్ నుండి సమాచారం తెప్పించుకుంటే బాగుండేది. ఇవేవీ లేకుండా రాహుల్ గాంధీ స్థానంలో రేవంత్ రెడ్డి కూర్చోవాలని తాపత్రయపడుతున్నారు. ఎందుకంటే రాహుల్ గాంధీని ప్రజలు లీడర్ గా అంగీకరించడం లేదు. ఆ స్థానంలోకి రావాలని తహతహలాడుతున్నారు. మహిళా బిల్లును అడ్డుకుని రేవంత్ రెడ్డి, స్టాలిన్ సహా విపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయి. కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే, ఎన్సీపీ పార్టీల దృష్టిలో మహిళలంటే సోనియా, ప్రియాంకగాంధీ, డింపుల్ యాదవ్, కనిమొళి, సుప్రియా సూలే మాత్రమే. వాళ్లకు పదవులు, సీట్లు ఇస్తే మహిళలందరికీ న్యాయం జరిగినట్లేనని అనుకుంటున్నారు. అందుకే సాధారణ మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తానంటే అడ్డుకోవడం లేదు. ఎందుకంటే సాధారణ మహిళలకు చట్టసభల్లోకి వస్తే వారసత్వ కుటుంబ పార్టీల పునాదులు కదిలిపోతాయనే భయం పట్టుకుంది. అందుకే అడుగడుగునా అడ్డుకుంటున్నారు. దేశంలో 52 కోట్ల జనాభా ఉన్నప్పుడు 543 పార్లమెంట్ సీట్లు ఉండాలని నిర్ణయించారు. నేటికి అదే కొనసాగుతోంది. దేశ జనాబా 140 కోట్లు దాటిన నేపథ్యంలో ఎంపీ సీట్ల సంఖ్యను 816 ఎంపీ సీట్లు చేయాలని మోదీ నిర్ణయించారు. జనాభా లెక్కలతో సీట్లు కేటాయిస్తే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని మోదీ గ్రహించి ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచి ఏ రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాలని బిల్లును పెట్టారు. దీంతోపాటు అస్తవ్యస్తంగా ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు క్రమబద్దీకరించాలని నిర్ణయించి పార్లమెంట్ లో డీలిమిటేషన్ బిల్లు పెడితే అడ్డుకుని రేవంత్, స్టాలిన్ సహా కుటుంబ పార్టీలు దక్షిణాదికి తీరని అన్యాయం చేశారని సంజయ్ మండిపడ్డారు. పార్లమెంట్ లో గంట సేపు సమయమిస్తే ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచుతూ డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతామని అమిత్ షా చెప్పారు. తద్వారా దక్షిణాదికి న్యాయం చేస్తామని చెబితే అడ్డుకున్నది ఎవరు కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, టీఎంసీ, ఎన్సీపీ పార్టీలే కదా అని కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ నిలదీశారు.

# కేసీఆర్, రేవంత్ చర్చకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాలు నడుస్తున్నాయని రాంచందర్‌రావు ఆరోపించారు. బీజేపీ పెరుగుదలను చూసి ఓర్చుకో లేక ఈ రెండు పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని, ఒకరినొకరు విమర్శిం చుకుంటున్నట్లు నటిస్తూనే, లోపల మాత్రం అవినీతి నుంచి ఒకరికొకరు కాపాడుకుంటున్నారని ఆయన చెప్పారు. ఓటుకు నోటు కేసులో రక్షించుకున్నట్లే, ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి విషయంలోనూ అదే చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయంలో ప్రజలకు వారు చెవిలో పూలు పెడుతున్నారని అన్నారు. అయితే తెలంగాణ ప్రజలు మీ నిజస్వరూపాన్ని అర్థం చేసుకున్నారని, నిన్నటి సభల వల్ల రాజకీయంగా ఎలాంటి ప్రభావం ఉండదని రాంచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అది కేవలం బీజేపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

**23న జన్ ఆక్రోష్ పాదయాత్ర**

ఈనెల 23న హైదరాబాద్‌లో జన్ ఆక్రోష్ పాదయాత్రను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నామని రాంచందర్ రావు ప్రకటించారు. జీహెచ్‌ఎంసీ ఆఫీసు నుంచి మొదలై దోమల్‌గూడ, ఇందిరా పార్క్ వరకు కొనసాగే ఈ యాత్రలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని కాంగ్రెస్ మహిళా వ్యతిరేక ఆలోచనలను, విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ యాత్ర ముగింపులో కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ, నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం చేసిన చారిత్రాత్మక కృషిపై ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. దశాబ్దాల కాలంగా మహిళా రిజర్వేషన్ల అంశాన్ని అటకెక్కించి, నారీ శక్తి ఎదుగుదలను అడ్డుకున్న కాంగ్రెస్, దాని మిత్రపక్షాల అసలు రంగును ఎండగట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంతో సాహసోపేతంగా నారీ శక్తి వందన్ అధినియమ్‌ను తీసుకువచ్చి మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పిస్తుంటే, దానిని కూడా రాజకీయం చేస్తూ అడ్డుకున్న కాంగ్రెస్, ఇండీ కూటమి పార్టీల తీరు దురదృష్టకరమన్నారు. వారి కపటబుద్ధికి వ్యతిరేకంగా, తెలంగాణ నారీ లోకం గళం ఎత్తుతోందని, ఈ నేపథ్యంలోనే మహిళలకు మద్దతుగా నిలుస్తూ తెలంగాణవ్యాప్తంగా భారీఎత్తున బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ జన్ ఆక్రోష్ పాదయాత్రలో పెద్దఎత్తున మహిళలు, ప్రజలు పాల్గొని దిగ్విజయం చేసి, ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం, వారి రాజకీయ హక్కుల కోసం జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు.



## పలు వివాహా కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే భోస్లే నారయణ రావు పటేల్

**(కపిల్ వాగ్మరే, ప్రజాతీర్పు భైంసా) ఏప్రిల్ 21**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో పలు వివాహా కార్యక్రమాలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన మూధోల్ మాజీ శాసన సభ్యులు మరియు మూధోల్ తాలుకా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వర్యులు,భోస్లే నారయణ రావు పటేల్ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గారు చంద్ర కాంత్ గారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే, మాజీ పి ఎ సి స్ చైర్మెన్ శ్యాం రావు పటేల్ గారు,అట్టళ్ దేవిదాస్ గారు,శరత్ డొంగ్రె గారు,ఆనంద్ రావు పటేల్ గారు, రాంచందర్ రెడ్డి గారు, నిర్మల్ జిల్లా ఆత్మ కమిటి డైరెక్టర్ జాడే శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు.




## రోబోటిక్ మోకాలి శస్త్రచికిత్సతో 100% ఫలితాలు

- మోకాలి రీప్లేస్మెంట్‌లో కొత్త దశ
- రోబోటిక్ టెక్నాలజీతో త్వరితగతి కోలుకోలు
- యశోద వైద్యుల ప్రకటన

**సిద్దిపేట,ఏప్రిల్ 21 (ప్రజాతీర్పు)**

రోబోటిక్ మోకాలి రీప్లేస్మెంట్ సిస్టం మంచి ఫలితాలు ఇస్తుందని సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి వైద్యులు డాక్టర్ విక్రమ్, యశోద ఆసుపత్రి ప్రతినిధి రాజిరెడ్డిలు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మోకాలి రీప్లేస్మెంట్ చేసుకున్న పేషంట్లతో కలిసి యశోద ఆసుపత్రి వైద్యులు మాట్లాడారు. సిద్దిపేట పట్టణానికి చెందిన డాక్టర్ కుమార్, శకుంతల అనే పేషెంట్లకు 45 రోజుల క్రితం మోకాలి రీప్లేస్మెంట్ ఆపరేషన్ రోబోటిక్ ద్వారా నిర్వహించామని, 100% రీప్లేస్మెంట్ రిజల్ట్ సాధించామని తెలిపారు. రోబోటిక్ సిస్టం ద్వారా ఆపరేషన్ చేస్తే త్వరగా రికవరీ అవుతారని, అలాగే నీ రీప్లేస్మెంట్లో కచ్చితత్వం ఉంటుందని పేర్కొన్నారు. రోబోటిక్ సిస్టం ద్వారా ఆపరేషన్ చేస్తే నొప్పి చాలా తక్కువ ఉంటుందని మొదటి రోజే నడవ గలుగుతారని అన్నారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో మోకాలి రిప్లేస్మెంట్ నిర్వహిస్తున్నామన్నారు. సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## జిల్లాలో ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చెయ్యాలి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట ఏప్రిల్ 21 (ప్రజాతీర్పు)**

మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ గూర్చి ఈఅర్ఓ లతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో నియోజకవర్గాల వారీగా దాదాపు సిద్దిపేట 53 వేలు, గజ్వేల్ 33 వేలు, దుబ్బాక 21 వేలు, హుస్నాబాద్ 18 వేలు ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పెండింగ్ ఉన్నందున వాటిని పూర్తి పారదర్శకంగా మ్యాపింగ్ చెయ్యాలని ఆదేశించారు. మ్యాపింగ్ కానీ ఓటరు వద్దకు వెళ్ళి ఆయా మండలం వారిగా ఏఈఅర్ఓ వెరిఫై చేసేలా చర్యలు తీసుకోవాలి. బిఎల్ఓ, సూపర్ వైజర్, జీపిఓ, ఏఈఅర్ఓ లచే అందరితో ఆయా నియోజకవర్గాల ఈఅర్ఓ డోర్ టు డోర్ వెరిఫై మ్యాపింగ్ జరిగేలా గతంలో వారి నివాసం ప్రస్తుతం ఎక్కడున్నారో వెరిఫై వెరిఫై చేసేలా సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో ఎస్ ఎచ్ జీ మహిళలను సైతం ఓటరు వెరిఫై చెయ్యడం లో భాగస్వామ్యం చెయ్యాలి. అర్బన్ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ కోసం ఒక టీం ను వేసి ఒక ప్రణాళిక ప్రకారం యాక్షన్ ప్లాన్ తయారు చేసి మ్యాపింగ్ చెయ్యాలని ఆదేశించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ వారు బిఎల్ఓ ల వారిగా పార్టీ ఏజెంట్లను నియమించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి పెండింగ్ అప్లికేషన్స్ డిస్పోజల్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజా తీర్పు, ఎండపల్లి), ఏప్రిల్ 21:**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ కథనం మేరకు రాజక్క పల్లి గ్రామానికి చెందిన కుశనపెల్లి శ్రీను కూలి పని చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు.మంగళవారం ఉదయం రోజువారీగా కూలీ పనికి వెళ్ళటానికి ముందు అన్నం తినటానికి ఇంట్లో కూర్చొని ఫ్యాన్ స్విచ్ ఆన్ చేసిన సమయం లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై క్రింద పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్ ద్వారా జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుని భార్య కుశపెల్లి మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ వెల్లడించారు.

# కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజా తీర్పు, ఎండపల్లి) ఏప్రిల్ 21:**



కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలోని శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన శివపార్వతుల కళ్యాణానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కోటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నానని, కోటిలింగాలలోని పార్వతి కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. 2027 లో ప్రభుత్వం నిర్వహించే గోదావరి పుష్కరాలకు అధిక నిధులు తీసుకువచ్చి, పుష్కరాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంచార్జి చైర్మన్ గోల్ల తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, సర్పంచ్ లు జీరెడ్డి మహేందర్ రెడ్డి, కూస లక్ష్మణ్ యాదవ్, బెద్దల ప్రవీణ్, నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, మన్నె జితేందర్, బందెల ఉదయ్, మేరుగు నరేష్, గంద్ర శ్రీకాంత్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గురుకులాలు.. విద్యాసంస్థల సమస్యలపై టి జె కవితతో

### -టి ఇ పి ఏ దార మధు భేటీ

**హైదరాబాద్ ఏప్రిల్ 21 (ప్రజాతీర్పు)**

హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఈ నెల 20న తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు దార మధు, తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను కలిసి రాష్ట్రంలోని గురుకులాలు అలాగే ఇతర విద్యాసంస్థల ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అలాగే జనరల్ గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా మౌలిక వసతుల లోపాలు, సిబ్బంది కొరత, ఆహార నాణ్యతలో సమస్యలు, హాస్టల్ సౌకర్యాల లోపాలు వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ రెసిడెన్షియల్స్ అలాగే నాన్-రెసిడెన్షియల్స్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు, నాణ్యత లోపాలు, తల్లిదండ్రులపై పెరుగుతున్న ఆర్థిక భారం వంటి సమస్యలపై కూడా చర్చించారు. విద్యార్థులకు సమానమైన, నాణ్యమైన విద్య అందించాలంటే గురుకులాలు అలాగే ఇతర విద్యాసంస్థల్లో తక్షణ సంస్కరణలు అవసరమని దార మధు పేర్కొన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించే విధంగా విధానాలు రూపొందించాలని, విద్యా వ్యవస్థలో పారదర్శకత అలాగే బాధ్యతాయుత వ్యవహారం పెంపొందించాలని కోరారు. ఈ అంశాలపై స్పందించిన కవిత, తల్లిదండ్రుల ఆందోళనలు సమంజసమని పేర్కొన్నారు. విద్యా రంగంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అవసరమైన మార్పులు తీసుకురావడం అత్యవసరమని అభిప్రాయపడ్డారు. మర్యాదపూర్వకంగా భేటీ అనంతరం పరస్పరం చర్చలు జరిపారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 21**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని విప్ సూచించారు.



## బీసీల్లో పద్మశాలీలను రాజకీయంగా ఎదగకుండా చేసే కుట్రలో భాగమే కాంగ్రెస్

### ప్రభుత్వం చేసిన కుల గణన సర్వేలో పద్మశాలీల జనాభాను తగ్గించి చూపిన సర్కార్

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల) ఏప్రిల్ 21**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కుల గణన నివేదిక పద్మశాలీలపై వివక్ష పూరితంగా ఉందని, ఈ సర్వే ముమాటికి తప్పుల తడాఖా అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో రాష్ట్రంలోని పద్మశాలి సమాజానికి తీవ్ర అన్యాయం జరిగిందని , గతం లో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం 2015 లో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలు రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీలు 18 లక్షల జనాభా ఉందని ప్రకటిస్తే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కుల గణన సర్వేలో పద్మశాలీలను కేవలం 11,79,031 లక్షలుగా చూపెట్టినారు. అంటే 3.3 శాతం గా ప్రకటించడం పట్ల పద్మశాలి సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. 11 ఏళ్లలో పద్మశాలి జనాభా రాష్ట్ర వ్యాప్తంగా పెరిగింది కానీ ఆరు లక్షలకు పై చిలుకు పద్మశాలీల జనాభాను తగ్గించి కుల గణన సర్వేలో చూపించడం అంటే ఇది పూర్తిగా బీసీల పట్ల పద్మశాలీల రాజకీయంగా, సామాజికంగా అనుగదొక్కే ప్రయత్నం గా నే మేము భావిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం మా జనాభాను తక్కువగా చూపిస్తుందని వాస్తవానికి తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి జనాభా 30 లక్షల నుండి 35 లక్షల జనాభా ఉందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2015 లో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 18 లక్షలు ఉన్న మా జనాభా కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేలో 11,79,031 లక్షలకు ఎట్లా మా పద్మశాలి జనాభా తగ్గినదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేసినారు. ఈ 6 లక్షల మంది బాంబే , సూరత్ , దుబాయి తదితర దేశాలకు వెళ్లిపోయారా లేదా వారు చనిపోయారా అనే విషయాన్ని ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మాకు సంబంధించిన తెలంగాణ రాష్ట్రం లో పద్మశాలీయులే కాక 19 ఉప కులాలు ఉన్న వారి వాటి సర్వే లెక్కల ఊసే లేకపోవడం అంటే ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితోని ఈ సర్వే నిర్వహించిందో ఈ ప్రభుత్వ నిర్వాహకాన్ని ప్రజలు , ప్రజాసమిక వాదులు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేసినారు. పద్మశాలీయుల జనాభా ఎక్కువగా చూపిస్తే ఎక్కువ సీట్లు , ఎక్కువ నిధులు ఇవ్వాల్సి వస్తుందని అగ్ర వర్ణాలే అధికారం కోసం పద్మశాలి సమాజాన్ని ప్రభుత్వం బలిపెట్టినదని మండిపడ్డారు. రాష్ట్రం లో ప్రజాస్వామ్య బద్దంగా కుల గణన తిరిగి నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ లు గా , పద్మశాలి సంఘాలుగా డిమాండ్ చేసినారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, మూడు తరాల ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి తో పద్మశాలి సమాజానికి జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు చేయాలని, రాజకీయాలకు అతీతంగా పద్మశాలీయులు ఏకమై సామాజిక న్యాయం కోసం రాజ్యాధికారం లో వాటా కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సమావేశం లో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, రాష్ట్ర బీసీ సంఘాల నాయకుడు , శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు జంజీరల నారాయణ , కార్యదర్శి అడిచర్ల రాజేశం, కోశాధికారి పరిసె శ్రీను , పద్మశాలి , బీసీ సంఘాల జిల్లా నాయకులు బొడ్డున బాపు రావు , దేవులపల్లి రామస్వామి , సత్యనారాయణ , సి హెచ్ రామస్వామి , అశోక్ వేముల , ఎం రామదాస్ తదితరులు పాల్గొన్నారు. జై తెలంగాణ జై బీసీ జై పద్మశాలి జై మార్కండేయ జై జై మార్కండేయ అని పెద్ద పెట్టున నినాదాలు చేసారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

### మున్సిపల్ కార్యాలయంలో పారదర్శకంగా తుర్క కాశ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 21:**



వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తుర్క కాశ కమ్యూనిటీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మున్సిపల్ అధికారులతో కలిసి చైర్మన్ పుల్కం రాజు అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. ప్రభుత్వం అందజేసే టూల్ కిట్లు మరియు జనరేటర్ల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులతో కలిసి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అండదండలతో నియోజకవర్గంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన మార్గదర్శకంలోనే అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ ఫలాలు నేరుగా అందుతున్నాయని స్పష్టం చేశారు. ?వేములవాడ మున్సిపల్ పరిధి నుంచి మొత్తం 64 మంది దరఖాస్తు చేసుకోగా నేడు జరిగిన ముఖాముఖి ఇంటర్వ్యూలకు 37 మంది హాజరయ్యారని తెలిపారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ వల్ల తుర్క కాశ కమ్యూనిటీకి చెందిన వారికి ఉపాధి కల్పించేందుకు ఈ పరికరాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పుల్కం రాజు వివరించారు. క్షేత్రస్థాయిలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఎమ్మెల్యే సహకారంతో న్యాయం చేస్తామని ఎంపిక ప్రక్రియలో ఎక్కడా జాప్యం లేకుండా పారదర్శకత పాటిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గాన్ని సంక్షేమంలో ఆదర్శంగా నిలుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ భూలక్ష్మి, అధికారులు సిబ్బంది మరియు కమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**(వి.వెంకటేష్.ప్రజాతిరుపు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 21**



ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎం.పి. కార్యాలయంలో ఏర్పాటుచేసన ప్రజా వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం ఇతర సమస్యలపై తెలియజేసినట్లయితే అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా 75 లక్షల మంది రైతుల కొరకు 6 వేల కోట్ల రూపాయలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, రైతు సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. రైతు అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రైతుల వెన్నంటే ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రాణించేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం అమృత్ భారత్ పథకంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజా పాలనలో పది సంవత్సరాల లో జరగని అభివృద్ధి రెండున్నర సంవత్సరాల కాలంలో జరిగిందని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనుల కొరకు నిధులు కేటాయించి క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా అమృత భారత్ పథకంలో 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసే విధంగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, రైల్వే శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## తహసిల్దార్ వెంకట్ రెడ్డి తండ్రికి ఘన నివాళులు, నేతల పరామర్శ

**జమ్మికుంట ఏప్రిల్ 21 ప్రజాతీర్పు**

జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి తండ్రి నల్లా నారాయణరెడ్డి మరణం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే ప్రాంతంలో శోకచ్ఛాయలు అలుముకున్నాయి. పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామానికి చేరుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు.వాసాల రామస్వామితో పాటు జమ్మికుంట పట్టణ కౌన్సిలర్లు ఏగిత అశోక్, పొనగంటి విష్ణు, మాచర్ల రాజు, పాతకాల అనిల్, గుర్రం పరుశురాం, యట్ల అశోక్, కూతాడి తిరుపతి, మారేపల్లి అజయ్ కుమార్ తదితరులు పాల్గొని నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.




## సిపిఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి డి,హెచ్,పి,ఎస్, సమావేశం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 21**

రాష్ట్ర సమితికి ఎన్నికైన మంచిర్యాల జిల్లా నాయకత్వానికి సన్మాన కార్యక్రమం 33% మహిళా రిజర్వేషన్ బిల్లులో సామాజిక న్యాయం అమలు చేయాలి దళిత క్రైస్తవుల తీర్పును పునర్ సమీక్షించాలి: డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న దేశంలో మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు తీసుకొచ్చిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు సామాజిక న్యాయ సూత్రాలను పూర్తిగా ప్రతిబింబించేలా ఉండాల్సిన అవసరం ఉందని అదేవిధంగా మహిళా రిజర్వేషన్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు ప్రత్యేకంగా వాటా కేటాయిస్తూ సామాజిక న్యాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ బిల్లు తన అసలు లక్ష్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే దేశంలో దళిత క్రైస్తవులపై జరుగుతున్న అన్యాయం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మతం మారిన కారణంగా దళితుల హక్కులను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. దళిత క్రైస్తవుల రిజర్వేషన్‌కు సంబంధించిన న్యాయ, విధాన పరమైన అడ్డంకులను తొలగించి, సంబంధిత తీర్పులను పునర్ సమీక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే, డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఏప్రిల్ 16 , 17 తేదీలలో వరంగల్ లో జరిగిన 2వ రాష్ట్ర మహాసభల్లో ఎన్నికైన దేవి పోచన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర సమితి సభ్యులుగా మామిడి గోపి బొల్లం తిలక్ అంబేద్కర్ గార్లను బెల్లంపల్లి పట్టణ సిపిఐ ప్రజాసంఘాల నాయకులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడెపు రాజమౌళి సిపిఐ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి, సిపిఐ సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, సిపిఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, నాయకులు గుండా మాణిక్యం, రత్నం రాజన్న, బొంకూరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ నీటీ సరఫరాలో ఇబ్బందులు రావద్దు

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, రుద్రవరం ఇన్ టెక్ వెల్ పరిశీలన

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 21:**

వేసవి కాలం నేపథ్యంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల పరిధిలో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఇబ్బందులు రాకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, రుద్రవరం లోని ఇన్ టెక్ వెల్ ను క్షేత్రస్థాయిలో మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంత్రాల మరమ్మత్తు ఉంటే త్వరితగతిన చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నీటి పారుదల, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో ప్రాజెక్ట్ లలో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ. ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

పరిశీలనలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీర్లు అన్వర్, సుమలత, డీఈ రాము తదితరులు పాల్గొన్నారు.




## ఆపదలో అపద్బాంధవుడు సామాజిక సేవకుడు హనుమాండ్లు

**(కపిల్ వాగ్మరే, ప్రజా తీర్పు భైంసా) ఏప్రిల్ 21**

కష్టాలను పంచుకుంటూ వారిలో భగవంతుణ్ణి వెతికే దిశగా భగవంతుడు అంటే కేవలం పూజ మాత్రమే కాదు, అది ఒక జీవన విధానం. ఆ జీవన విధానాన్ని అనుసరిస్తూ, ఇతరులకు సహాయం చేయడాన్ని అసలైన భగవంతుని సేవగా భావిస్తూ ఎవరైనా ఆపదలో ఉంటే ఆపదను తెలుసుకొని ప్రత్యక్షమౌతున్నాడు.వెనువెంటనే మేముండగా నీకు మేము ఉండి వెన్నంటి అని ధైర్యంగా నిలుస్తున్నాడు,నిర్మల్ జిల్లా భైంసా వాసి హనుమండ్లు ఈరోజు అత్యవసరంగా భైంసా వెంకటేశ్వర హాస్పిటల్ లో ప్రేమల అనే పేసెంట్ కు ఓం రక్తం కావాలి అని అనగానే వెంటనే స్పందించి అని అనగానే వెంటనే స్పందించి వెళ్ళి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు.

## స్తంభంపల్లి బాలుర గురుకులంలో ఉత్సాహంగా 'ప్రజాపాలన' పోటీలు

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 21**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలోని ఎంజేపీటీ బీసీ డబ్ల్యూఆర్ఎస్ (మహాత్మా జ్యోతిబాపూలే) బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పాటలు, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించగా.. వారు చురుగ్గా పాల్గొని తమ అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ హరిత మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారి ప్రతిభను సానబెట్టేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పాఠశాలలో ఇటువంటి విద్యాపరమైన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలకు ఆమె బహుమతులు ప్రదానం చేసి, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రహీం, డీడబ్ల్యూ దివ్య, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ అధికారులు

**నిర్మల్ ఏప్రిల్ 21(ప్రజాతీర్పు )**

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని మంగళవారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ ఈవీఎం రాష్ట్ర నోడల్ అధికారి బి. హరిసింగ్ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈవీఎం గోదాం తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, బిజెపి, టీడీపీ, ఆమ్ ఆద్మీ, ఎంఐఎం పార్టీల ప్రతినిధులు కోరిపల్లి శ్రవణ్ రెడ్డి, సిరికొండ రమేష్, హైదర్, మజార్, ముజాయిద్ అలీ, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## మంచు పర్వతాలపై కూచిపూడి నృత్యం హర్షణీయ

**నిర్మల్,ఏప్రిల్ 21(ప్రజాతీర్పు ):**

నిర్మల్ పట్టణం భాగ్యనగర్ కు చెందిన వరణ్య అనే చిన్నారి 4000 అడుగుల ఎత్తైన మంచు పర్వతంపై -4 ఢిగ్రీ లో కూచిపూడి నృత్యం చేయడం గొప్ప విషయమని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిన్నారిని అభినందించి శాలువాతో సత్కరించారు. జమ్మూ కాశ్మీర్ లోని బారాముల జిల్లా గుల్మార్గ్ ప్రాంతంలోని ఆఫర్వాత్ పర్వతంపై "శ్రీ విఘ్నరాజం భజే" అంటూ కూచిపూడి నృత్యం చేయడం జరిగిందని, రాబోవు రోజుల్లో మరిన్ని ప్రదర్శనలు ఇచ్చి నిర్మల్ కీర్తి ప్రతిష్టను ప్రపంచ దేశాలకు చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖమ్మం సురేందర్, మాజీ ఎంపీపీ రమేష్, నాయకులు రాజేశ్వర్, జీవన్ రెడ్డి, మల్లేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 21.**

జగిత్యాల జిల్లా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను గౌరవ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం ఆవిష్కరించారు. లిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పోస్టర్‌లో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ముఖ్య అంశాలు, సందేశాలు, అలాగే సేంద్రీయ ఎరువుల వినియోగం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం వంటి సూచనలు ప్రతిబింబించబడ్డాయి. ఈ పోస్టర్‌ను జగిత్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల వద్ద ప్రదర్శించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె రాము జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మరియు విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయంలో హైజీన్ అవేర్‌నెస్ కార్యక్రమం

- సానిటరీ డిస్పోజల్ మిషన్ల విరాళం -- మహిళల ఆరోగ్యంపై అవగాహనకు ప్రాధాన్యం

**( శరత్ రావు, ప్రజాతీర్పు కరీంనగర్ బ్యూరో ) ఏప్రిల్ 21**



కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ ఆన్ హైజీన్ (ఎంపవరింగ్ హైజీన్)" కార్యక్రమం అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతిమ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయినపల్లి హరిణి గారు విశ్వవిద్యాలయానికి సానిటరీ ప్యాడ్స్ డిస్పోజల్ మిషన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీరియడ్స్‌పై ఉన్న అపోహలను తొలగించి, బహిరంగంగా చర్చించే వాతావరణం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల ఆరోగ్యం, గౌరవం కోసం సమాజం మొత్తం బాధ్యత వహించాలని, యువత పరిశుభ్రతపై అవగాహన పెంచుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాము లు కావాలని సూచించారు. గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సత్య ప్రభా గారు మాట్లాడుతూ యౌవన దశ నుంచే శానిటరీ హైజీన్‌పై సరైన అవగాహన ఉండటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. డాక్టర్ గీతా రెడ్డి గారు పరిశుభ్రతలో నిర్లక్ష్యం వల్ల చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సానిటరీ డిస్పోజల్ మిషన్ల వినియోగం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం మరియు పరిసర పరిశుభ్రతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు. ఉమేశ్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో ఇలాంటి హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ (రిజిస్ట్రార్), డాక్టర్ నజిముద్దిన్ మున్వార్ (చీఫ్ వార్డెన్), డాక్టర్ సావిత్రి, ప్రతిమ ఫౌండేషన్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు

- సాంప్రదాయ పంటలు తగ్గించి కూరగాయల వైపు దృష్టి సారించాలి
- కూరగాయల పంటలకు సబ్సిడీలు అందిస్తున్న ప్రభుత్వం

**మెదక్, ఏప్రిల్ 21 (ప్రజా తీర్పు ):**



సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు పొందవచ్చునని, రైతులు సాంప్రదాయ పంటల నుండి లాభసాటి కూరగాయల సాగు వైపు మళ్లడం ద్వారా ఆర్థికాభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.సాంప్రదాయ పంటలు తగ్గించి కూరగాయల వైపు దృష్టి సారించాలని కోరారు.కూరగాయల పంటలకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తుందన్నారు. మంగళవారం టేక్మాల్ మండలం చంద్రు తండాలో కలెక్టర్ పర్యటించారు . 256 మంది రైతులు పండిస్తున్న లాభసాటి కూరగాయల సాగును పరిశీలించి. రైతులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తారని రైతే దేశానికి వెన్నుముక అనే నినాదానికి నిదర్శనంగా చంద్రు తండా నిలుస్తుంది అన్నారు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతూ లాభసాటి కూరగాయల పెంపకంతో కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. టమాటా, కాకర, చిక్కుడు, సొరకాయ సేంద్రీయ ఎరువులతో పెంచడంతోపాటు, తోటలు కూడా ఎంతో ఆరోగ్యవంతంగా పెరగడం నాణ్యత గల కూరగాయలు రైతులే స్వయంగా మార్కెట్కు తీసుకుని వెళ్లి వ్యాపారం నిర్వహించుకుని లాభాలు పొందు తున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రూపంలో స్ప్రింక్లర్స్ అందించడం జరిగిందని అదేవిధంగా వ్యవసాయ అధికారులు రైతులకు కూరగాయల సాగుకు సంబంధించిన మెలకువలు అందించడం ద్వారా ఆర్థిక చేయూత కలుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.వ్యవసాయ రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా అడుగులు వేస్తూ, సంప్రదాయ మూస పద్ధతులకు స్వస్తి పలుకుతున్న రైతులు ఇప్పుడు లాభాల బాట పడుతున్నారని,ఎంతోమంది రైతులు సాగును లాభసాటి వ్యాపారంగా మలుచుకుంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పంటలను పండించే విధంగా అధికారులు పక్కా ప్రణాళిక రూపొం దించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సర్పంచి స్రవంతి సర్దార్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈఓ వినోద్, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా వారధులు పత్రికా విలేకరులు శాస్త్రవేత్త ఆకుల దినేష్

**భైంసా, ఏప్రిల్ 21 (ప్రజా తీర్పు)**



ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ నిష్పక్షపాతంగా నిరంతరంగా విధులు నిర్వహిస్తున్న పత్రిక విలేకరులు, మీడియా ప్రతినిధుల సేవలు వెలకట్టలేవని ముధోల్ వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్త ఆకుల దినేష్ స్పష్టం చేశారు. మంగళవారం పరిశోధన కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సమాచారాన్ని ప్రజలకు తెలియజేయడం,ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుతున్నాయంటే వీరు అందిస్తున్న సమాచారమే మూలమని గుర్తుచేశారు.ప్రభుత్వ సమాచారం ప్రజలకు అందజేయడమే కాకుండా ప్రజల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తారని వారి సేవలను కొనియాడారు.నిష్పక్ష పాత సమాచార వారధులు ఉన్నంత వరకు సమాజంలో అభివృద్ధి జరగడం తథ్యమని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమ అనంతరం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులు సునీల్ (ప్రజాపక్షం రిపోర్టర్)మాట్లాడుతూ ముధోల్ మండలంలోని దాదాపు కుటుంబాలు వ్యవసాయం పై ఆధారపడిన కుటుంబాలే అని ఇక్కడున్న రైతులకు వ్యవసాయంపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని కోరారు.మారుతున్న కాలానికి అనుగుణంగా లాభదాయక వ్యవసాయ మార్గాలను అనుసరించేలా రైతులను చైతన్యపరచాలన్నారు. తప్పకుండా వ్యవసాయ దారులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తూ వారికి లాభం చేకూర్చేలా విధులు నిర్వహిస్తామని బదులిచ్చారు.కమిటీ ఉపాధ్యక్షులు మల్లేష్,రాహుల్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఎలాంటి లాభాపేక్షాలు ఆశించకుండా నిరంతరంగా వార్తలను ప్రచురిస్తున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో సైతం తమ కమిటీ సభ్యులందరూ ఐక్యంగా ఉండి తమ సేవలందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రయిసుద్దీన్, కోశాధికారి రమేష్, సహాయ కార్యదర్శి శరత్, సభ్యులు దుర్గాప్రసాద్, మురళిగౌడ్, తిరుపతి గౌడ్, బషీర్, విజయ్, పవన్, నాగేష్, అజీమ్, నాగేష్, సుభాష్, దిగంబర్ ,గంగారెడ్డి,స్థానిక కార్యాలయ ఉద్యోగులు కల్యాణ్, నరేందర్ పాల్గొన్నారు.



## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 21**

జగిత్యాల జిల్లాపెగడపల్లి మండలంలోని మంగళవారం రోజు దేవికొండ, నంచర్ల, రాములపల్లి లోని రాంనగర్ లో నంచర్ల పిఏసిఎస్ ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యపు కొనుగోలు సెంటర్లను స్థానిక సర్పంచులు కుంటాల వనజ శ్రీనివాస్ నామ సురేందర్రావు అమిరిశెట్టి లక్ష్మీనారాయణ తో కలిసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని అలాగే రైతులు సేద తీర్చుకోవడానికి గుడారాలు లేదా గుడిసెల లాంటివి వేసి రైతులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో మధుకర్ ఉప సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్ అజ్మీర అంజినాయక్ నాయకులు కడారి తిరుపతి తోట మల్లేశం లైసెట్టి శంకరయ్య గాజుల నగేష్ బుర్ర తిరుపతి గౌడ్ నీరటి రాజ్ కుమార్ బుర్ర ప్రవీణ్ గౌడ్ , మోతె మల్లారెడ్డి చెట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 21**

ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సదుపాయాలు కల్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను సందర్శించి అభివృద్ధి పనులు, వంటశాలలు, మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, మెనూ అమలు ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన విద్య బోధన చేయాలని తెలిపారు. వంటశాలలను పరిశీలించి విద్యార్థులకు ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర వస్తువులను వినియోగించాలని తెలిపారు. బాలికల గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చేస్తున్న చిత్రలేఖనం ప్రక్రియను పరిశీలించి, వారి నైపుణ్యతను అభినందించారు. చిత్రలేఖనంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి

### తెలంగాణ రాష్ట్ర జన గణన డైరెక్టర్ భారతి హోలీకెరీలి

**మెదక్, ఏప్రిల్ 21 (ప్రజా తీర్పు ):**

జనగణన – 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జనగణ డైరెక్టర్ భారతి హోలీకెరీ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జనగణ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు. ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి.. నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఈ నెల 26 వ తేదీన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా చేసుకోవాలని ఆదేశించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా ప్రతిమా సింగ్ , మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,ట్రైనర్లు పాల్గొన్నారు.

## వడదెబ్బతో పేద రైతు మృతి - పోతారం (ఎస్)లో విషాదం...

- వ్యవసాయ పనికి వెళ్లి తిరుగు ప్రయాణంలో కుప్పకూలిన రైతు
- ప్రభుత్వ సహాయం కోరిన కుటుంబ సభ్యులు...

**సిద్దిపేట హుస్నాబాద్ ఏప్రిల్ 21 (ప్రజాతీర్పు)**



మండలం పోతారం (ఎస్) గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వృద్ధుడు కంసాని దేవేందర్ రెడ్డి వయసు 57 సంవత్సరాలు వడదెబ్బకు గురై మృతి చెందారు. ఈరోజు ఉదయం ఆయన తన వ్యవసాయ భూమికి పనుల నిమిత్తం వెళ్లారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలోనే అకస్మాత్తుగా కూలబడి ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వడదెబ్బతో మృతి చెందిన మా కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తక్షణ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు తగిన జాగ్రత్తలు సూచిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.



## విద్యతోపాటు సామాజిక అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 21 ( ప్రజా తీర్పు ):**

విద్యతోపాటు సామాజిక అంశాలపై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కల్పించాలని లికలెక్టర్ ప్రతిమా సింగ్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయిన నేపథ్యంలో రెండవ రోజు టేక్మాల్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో ఎంపీడీవో గారు ఎంఈఓ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని స్టోర్ గది కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రతిభను సృజనాత్మకతలను వెలికి తీయడం మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు వివిధ సబ్జెక్టులలో జ్ఞానాన్ని మరియు శీఘ్ర ఆలోచనా విధానాన్ని పరీక్షించడం కోసం క్విజ్ పోటీలు, బాలల హక్కుల, కార్యక్రమాలు, బాలల హక్కులు, విద్య మరియు ఆరోగ్య అవగాహనపై వీధి నాటకాలు, సామాజిక న్యాయం, విద్య మరియు పర్యావరణం – ఆంగ్లంలో మరియు తెలుగులో చర్చ ప్రసంగాలు సామాజిక న్యాయ, ప్రకృతి మరియు సంస్కృతి అంశాలపై సృజనాత్మక వ్యక్తీకరణ పై డ్రాయింగ్, పెయింటింగ్ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియా యాయుద్దీన్, పంచాయితీ సెక్రెటరీ రాకేష్ , తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్

**మెదక్, ఏప్రిల్ 21 ( ప్రజా తీర్పు ):**



వడగండ్ల వానకు పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపీఎం) జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ పభ్యుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రాత్రి కలలో కురిసిన వడగండ్ల వానకు వరి పంట,మామిడి పంట వందల ఎకరాలు పంట నష్టం జరిగిందని ఆమె అన్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ళముందే వడగండ్ల వానకు పాడైతే రైతులు గుండెలు బాదుకుం టున్నారన్నారు. చేతికి వచ్చిన పంట మరో వారం ,పది రోజుల లో ఇంటికొచ్చే పంట ,అనేక తెగుళ్ల నుండి కాపాడుకొని చివరి టైంలో మామిడి పంట లు వర్షం కారణంగా దెబ్బతినడం వల్ల రైతుల కళ్ళల్లో కన్నీరే మిగిలిందన్నారు.అప్పులు చేసి పంట పండిస్తే చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక రైతన్నలు తలలు పట్టుకొని ఏడుస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వర్షం కారణంగా దెబ్బతిన్న వరి,మామిడి పంటలను వాటి నష్టాన్ని వేల కట్టి రైతులను ఆదుకోవాలని కోరారు.ఉరుములు , మెరుపుల తో అకాల వర్షాలు కురుస్తున్నందున కోసిన వరి పంట ను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులకు భరోసా ఇచ్చి ఆదుకోవాలన్నారు.

# మంచిర్యాల ప్రయాణికుల సౌకర్యాల పైన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి.






**(అరికిల్ల జయకుమార్ ప్రజాతీర్పు మంచిర్యాల) ఏప్రిల్ 21**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల రైల్వే స్టేషన్ ను సందర్శించి అమృత్ భారత్ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు పనుల నాణ్యత పై ఎలాంటి రాజీ పడకూడదు అని ప్రతి పని సమయానికి పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు సురక్షితమైన ఆధునిక సౌకర్యాలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. స్టేషన్ పరిశుభ్రత తాగునీరు, లైటింగ్, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ సాధించాలని చెప్పారు. అదనంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగుల కొరకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలన్నారు ప్రయాణికుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా స్పందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# ఏఐయుకేఎస్ రైతు జాతీయ మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ

- రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలి
- ఏఐయుకేఎస్ జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి

**( టేకులపల్లి, ప్రజా తీర్పు పొనకంటి ఉపేందర్ రావు ) ఏప్రిల్ 21**

ఇల్లందులో :బుధవారం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్లో మే 11,12,13 తేదీలలో జరిగే ఏఐయూకేఎస్ జాతీయ మహాసభల గోడపత్రికలను ఏఐయుకేస్ జాతీయ కన్వీనర్ చర్చల రంగారెడ్డి,మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,పార్టీ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు తో పాటు సిపిఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు డివిజన్నాయకత్వంఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగం సమస్యలపై నిరంతరం పోరాడుతూ వ్యవసాయ రంగాన్ని రక్షించడానికి కృషి చేస్తున్న, అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలు మే 11,12 13న ఇల్లందులో జరుగుతున్నందున ఆ మహాసభలను విజయవంతం చేయాల్సిన అవసరం రైతంగం పై ఉందని,ఈ మహాసభలకు రైతులు వ్యాపారస్తులు అందరూ హార్దిక, ఆర్థికం సహకారాన్ని అందించాలని కోరారు.అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతంగానికి



మద్దతుగా పోరాడుతున్నది. వ్యవసాయాన్ని కార్పొరేట్లకుఅప్పు చెప్పాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలని ఎండగట్టి వ్యవసాయాన్ని రక్షించటం కోసం ఢిల్లీ కేంద్రంగా 13 నెలల పాటు మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతంగాన్ని సమీకరించి పోరాడి విజయం సాధించింది. కానీ ప్రభుత్వం తాతకాలికం గా వెనుక్కు తగ్గిన రైతంగానికి ప్రమాదం పొంచే ఉన్నది. దేశంలో రైతంగం ప్రధానంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం మద్దతు ధర,పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పోడు రైతు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇంకా కొన్నిచోట్ల రైతుల భూముల్లోకి ఫారెస్ట్ అధికారులు వెళ్తున్నారని దీని నిలుపుదల చేయాలని,ఈ జిల్లా మంత్రి వర్గాన్ని కోరారు.ప్రధానంగా ఇల్లందులో జరుగుతున్న రైతు మహాసభలకు ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్,మాచర్ల సత్యం, యాకూబ్ షావలీ,సహాయ కార్యదర్శి ఆర్.బోసు, ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, పాయం వెంకన్న, ఆవుల కిరణ్, సావిత్రి,శాంతయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించలాని నాయకుల పిలుపు

**(నారకట్ల మధు, ప్రజాతీర్పు రాజన్నసిరిసిల్ల ) ఏప్రిల్ 21**

?చందుర్తి మండలం,నర్సింగాపూర్ గ్రామంలో... ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ మరాఠీ మల్లిక్,గ్రామ పాలకవర్గం కలిసి మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి, నిబంధనల ప్రకారం మద్దతు ధర తీసుకోవాలని సూచించారు.?గ్రామంలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఏప్రిల్ 21వ తేదీ నుండి ప్రారంభమైందని, పంట పూర్తి స్థాయిలో అయిపోయే వరకు వడ్ల కొనుగోలు నిరంతరాయంగా కొనసాగుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జీవన్ రెడ్డి, వార్డు సభ్యులు సుగుణాకర్, రాజు, బాబు, గుల్ల ప్రసాద్‌తో పాటు రైతులు పెరుక గంగరాజు, చింతకుంట గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల నవీన్, పేరుక రాజయ్య, ముప్పిడి సత్తయ్య, శ్రీధర్, గణేష్ మరియు ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి:

సర్పంచ్ ఎం పెల్లి నాగలక్ష్మి వినోద్

**(కపిల్ వాగ్మరె, ప్రజాతీర్పు భైంసా) ఏప్రిల్ 21**



భైంసా మండలంలోని వా నాల్ ఫాడ్ గ్రామంలో లోని సర్పంచ్ ఎంపెల్లి నాగలక్ష్మి వినోద్ గ్రామస్తులకు ఆహ్వాన కల్పించారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. అధిక ఉష్ణోగ్రతలు శరీరంపై త్రివ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, వికలాంగులు, బయట పంట పొలాల్లో ఇతరత్రా పనులు నిమిత్తం వెళ్లినవారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే గాని బయటకు వెళ్లవద్దని కోరారు. మద్యం,టీ కాఫీ,పొగ త్రాగడం, వంటి వాటికి దూరంగా ఉండడం,శీతల పానీయాలు,దూరంగా ఉండాలని సూచించారు. నూనె ,ఉప్పు,తీసుకోవద్దని సూచించారు. పనులకు ఉదయం లేదా సాయంత్రం వెళ్లడానికి ఒక ప్రణాళిక రూపొందించుకొని పనికి వెళ్లడం మంచిదని సూచించారు. పనులకు వెళ్లేటప్పుడు క్యాప్ లేదా, టవల్ వాడాలని తెలిపారు. వేసవిలో కాటన్ దుస్తులు ధరించడం మంచిదని అమే పేర్కొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 21 (ప్రజాతీర్పు)**

రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం ప్రారంభించారు. ధాన్యం కుప్పలు, తేమ శాతం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత ఉన్నారు.



## హెచ్ పి ఓ టీకా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం

మండల వైద్యాధికారి డా. వేణుగోపాల్ నాయక్

**(మదు, ప్రజాతీర్పు సూర్యాపేట) ఏప్రిల్ 21**

హుజూర్ నగర్ మండల పరిధిలోనీ గోపాలపురంలో బాలికల ఆరోగ్య పరిరక్షణకు భాగంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) టీకా కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నట్లు మండల వైద్యాధికారి డా. వేణుగోపాల్ నాయక్ తెలిపారు.ఈ టీకా గర్భాశయ ముఖ క్యాన్సర్ (సెర్వికల్ కాన్సర్) వంటి తీవ్రమైన వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.హెచ్ పి వి వైరస్ ప్రధానంగా మహిళల్లో గర్భాశయ ముఖ క్యాన్సర్‌కు కారణమవుతుందని, చిన్న వయసులోనే టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.సాధారణంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఈ టీకా అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుందని వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత టీకాను ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్ సి) మరియు ఆరోగ్య సిబ్బంది ద్వారా ఈ టీకా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం సర్పంచ్ నందిగామ శ్రీనివాస్,సిహెచ్ఓ.పద్మ,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ,ఝాన్సీ రాణి,ఉప సర్పంచ్ కాల్వ వీరేశ్వరరావు,వార్డు మెంబర్ చేకూరి వెంకట్ నారాయణ,విలేజ్ సెక్రటరీ ఇందిర,అంగన్వాడీ టీచర్ లక్ష్మి,ఆశా కార్యకర్త యశోద పాల్గొన్నారు.

# కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదు

- మాజీ ముఖ్యమంత్రిగా ఆయనకు గౌరవం ఇచ్చాం
- రేవంత్ రెడ్డి సర్కార్ ఎందుకు పోవాలి..?
- ముఖ్యమంత్రిని ఏకవచనంతో మాట్లాడడం తగదు
- కరీంనగర్ మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 21**



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదని, కేసీఆర్ కు గౌరవం ఇచ్చి తెలంగాణలో ఏర్పాడిన ప్రజా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని అనేక సందర్భాల్లో విజ్ఞప్తి చేయడం జరిగిందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం కరీంనగర్ లోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ ఈనెల 20వ తేదీన నిర్వహించిన సభలో మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనేక సంవత్సరాలుగా పోరాటం చేసిన ఎస్సీ వర్గీకరణ బిల్లు సందర్భంగా అసెంబ్లీకి వచ్చి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరినప్పుడు అసెంబ్లీకి రాలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బీసీలకు 42 శాతం బిల్లు విషయంలో సైతం అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవంగా ఆహ్వానించారని అన్నారు. అయినా కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని మంత్రి అడ్లూరి అన్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అయితే 2023 ఎన్నికల ఫలితాలకు ముందే బీఆర్ఎస్ నాయకులు మూడోసారి అధికారంలోకి వస్తామని ముందస్తు విజయోత్సవాలు నిర్వహించుకున్నారని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతుబంధు నిధులు టింగు టింగుమని పడ్డాయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారని 2023లో చివరి రైతుబంధు వేసినప్పుడు హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు ను అగ్గువకు కుదువబట్టి రైతుబంధు డబ్బులు జమ చేశారని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో చేసిన అప్పులకు ప్రతినెల రూ. 6వేల కోట్లు వడ్డీలు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు ఏకవచనంతో మాట్లాడుతున్నారని మంత్రి అన్నారు. 2014 నుండి 2018 వరకు 2018 నుండి 2023 వరకు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్న జానారెడ్డి, భట్టి విక్రమార్క ఏనాడు ఏకవచనంతో ముఖ్యమంత్రిని అమర్యాదగా మాట్లాడలేదని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు పోవాలని అంటున్నారని ఎందుకు పోవాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు వంటి అనేక పథకాలను అమలు చేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తుందని ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం పోవాలని ఎందుకు కోరుకుంటున్నారని మంత్రి ప్రశ్నించారు. 2014, 2018 ఇచ్చిన ఒక హామీని కేసీఆర్ నెరవేర్చలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తామని కేసీఆర్ మోసం చేశారని మంత్రి అన్నారు. రెండు సంవత్సరాల నాలుగు నెలల క్రితం ఏర్పడిన ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులకు ఎందుకంత కోపం అని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలుపై జగిత్యాల సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి లక్ష్మణ్ కుమార్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో తరుగు, తప్ప, తాలు పేరుతో తూకంలో కోతలు విధించేవారని మంత్రి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. సన్నవడ్లకు రూ. 500 బోనాస్ ఇవ్వడంలో పాటు రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని వచ్చే వర్షాకాలం యూరియా కొరత లేకుండ చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర శాసనసభలో 64 మంది కాంగ్రెస్ సభ్యులు ఉండగా 40 మంది కొత్తగా ఎన్నికైన వారని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో సీనియర్ సభ్యులుగా ఉన్న వారి నుంచి కొత్తగా ఎన్నికైన తాము సభ మర్యాదలు నేర్చుకుందామని అనుకుంటే బీఆర్ఎస్ సీనియర్ శాసనసభ్యులు ముఖ్యమంత్రిని ఏకవచనంతో సంబోధిస్తున్నారని ఇదేనా సీనియర్ సభ్యులు కొత్తగా ఎన్నికైన వారికి నేర్పించే మర్యాద అనే మంత్రి మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ తన మంత్రి వర్గ సహచరులతో ఏనాడైనా మాట్లాడారా అని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు. కేసీఆర్ ఏం మాట్లాడినా కుటుంబంలోని హరీష్ రావు, కేటీఆర్, కవిత, సంతోష్ రావులతో మాత్రమే వారిని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.రెండున్నర సంవత్సరాల క్రితం ఒక సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి క్యాబినెట్లో అవకాశం కల్పించి ముఖ్యమంత్రి పక్కన కూర్చొని అన్ని అంశాలపై చర్చించే స్వేచ్ఛగా ముందుకు సాగుతున్నమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాలను సమానంగా చూస్తూ సమాన అవకాశాలు కల్పిస్తున్నారని మంత్రి తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలో వస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఎస్ సీఐ గోదాముల్లో పేరుకుపోయిన బియ్యం నిల్వలను కేంద్రంతో మాట్లాడి తరలించే ప్రక్రియను కేంద్ర మంత్రి బండి సంజయ్ తీసుకోవాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కాళేశ్వరం కేసు విషయం సీబీఐకి అప్పగిస్తే కేంద్రం స్పందించడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఈ విషయంలో చొరవ తీసుకొని సీబీఐ విచారణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రితో త్వరలో జగిత్యాలలో సభ నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై స్పందించిన మంత్రి ఆ శాఖ మంత్రి కార్మిక సంఘాల నేతలతో మాట్లాడుతారని అన్నారు. గత ప్రభుత్వం లాగా తాము ఆర్టీసీ కార్మికుల ఇబ్బంది పెట్టమని మంత్రి అన్నారు. మీడియా సమావేశంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అక్రిడేషన్ కమిటీ సభ్యుడు షేక్ సైదాను సన్మానించిన జర్నలిస్ట్ పెందుర్తి సతీష్

**(మదు, ప్రజాతీర్పు సూర్యాపేట) ఏప్రిల్/21**

సూర్యాపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జర్నలిస్ట్ షేక్ సైదా ను మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలో ని టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కార్యాలయంలో జర్నలిస్ట్ పెందుర్తి సతీష్,కుటుంబ సభ్యులతో కలిసిపూల మాలలు వేసి ,శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెందుర్తి సతీష్ మాట్లాడుతూజిల్లాలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యూనియన్ (టీజేఏ)తెచ్చి కొద్దీ కాలంలోనే సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో మరియు అన్ని మండలాలలో విస్తరించి సుమారు సగం మండలాలలో నాలుగు నియోజకవర్గాలకు టీజేఏ అధ్యక్షులను ప్రకటించడం జరిగిందన్నారు. సూర్యాపేట జిల్లాలో టీజేఏ యూనియన్ కి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ సుర్యాపేటజిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అవకాశం ఇవ్వడం గర్వకారణమన్నారు. టీజేఏ యూనియన్ సభ్యుడిగా తాను కూడా ఉండటం గర్వంగా భావిస్తున్నానని సూర్యాపేట జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన షేక్ సైదా కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేపు తమిళనాడు, బెంగాల్ ఎన్నికలు

తమిళనాడులో అన్ని స్థానాలకు బెంగాల్‌లో తొలి దశలో 152 సీట్లకు పోలింగ్ కోల్‌కతా, చెన్నై: తమిళనాడు ఒకే విడత ఎన్నికలకు, పశ్చిమ బెంగాల్ మొదటి దశ ఎన్నికలకు ప్రచారం మంగళవారం సాయంత్రం ఆరు గంటలతో ముగిసింది. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బెంగాల్‌లో తొలి విడత 152 సీట్లకు ఈ నెల 23న జరిగే ఎన్నికలకు ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్టు అధికారులు ప్రకటించారు. పశ్చిమ బెంగాల్‌లో సర్, ప్రజల ఆహార అలవాట్లు కేంద్రంగా మొదటి విడత ప్రచారం ప్రధాన ప్రత్యర్థులైన అధికార టీఎంసీ, విపక్ష బీజేపీ మధ్య నువ్వా నేనా అన్నట్టుగా సాగింది. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రెండు పార్టీలు పోటీపడి వాగ్దానాలు గుప్పించాయి. ఈ రాష్ట్రంలో వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ కూడా రంగంలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ టీఎంసీ–బీజేపీ మధ్యే జరుగుతున్నది.



## సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం - పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహణ

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 21**

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, ఈరోజు (21-04-2026) పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జల్ పల్లి,శ్రీరామ్ కాలనీ ప్రాంతంలోని సింగానియా ఫుడ్స్ ఇంటర్నేషనల్‌లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ పహాడీషరీఫ్,సెక్టర్ ఎస్.ఐ.పీ వి.లక్ష్మయ్య, జడ్‌సీసీ సభ్యులు, సైబర్ వారియర్ పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో సింగానియా ఫుడ్స్ సంస్థకు చెందిన కార్మికులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. వారికి పెరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరంగా తెలియజేశారు.ప్రత్యేకంగా నకిలీ లింకులు, మోసపూరిత ఫోన్ కాల్స్ (బ్లాక్ మెయిలింగ్), ఓటీపీలు మరియు పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవడం, సోషల్ మీడియా ద్వారా అన్యుల పరిచయాలు (వీడియో కాల్స్ ద్వారా సెక్స్‌టోర్షన్),బ్యాంకింగ్, ఉద్యోగాలు, రుణాల పేరుతో జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల గురించి అవగాహన కల్పించారు. ప్రజలు ఎలా సులభంగా మోసపోతున్నారో ఉదాహరణలతో వివరించి, ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే 'గోల్డెన్ అవర్'లో స్పందించడం ఎంతో ముఖ్యమని సూచించారు. బాధితులు వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించడంతో పాటు, 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా సిబ్బందిలో సైబర్ భద్రతపై అవగాహన పెరిగిందని పోలీసులు తెలిపారు.



## లేబర్ కోడ్‌ల రద్దు వరకు పోరాటం కొనసాగాలి: ఏఐటీయుసి నేతలు.

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.21**

మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఏఐటీయుసి ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 141వ మేడే వేడుకలను మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం మరియు పారిశ్రామిక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు.ర్యాలీలు,జెండా ఆవిష్కరణలు,సభలు నిర్వహించి కార్మికుల హక్కులపై అవగాహన పెంపొందించాలన్నారు.కార్మికులకు కనీస వేతనం అమలు,8 గంటల పని విధానం,సమాన పనికి సమాన వేతనం, మహిళా కార్మికులకు రక్షణ,స్థానికులకు ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలు కార్మికుల పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. ఈ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయని విమర్శిస్తూ,అవి రద్దు అయ్యేంతవరకు కార్మికులు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు బ్రహ్మచారి,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోటేష్,శ్రీశైలం,యాదయ్య, లింగం,సురేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## బడంగ్‌పేట్‌లో రామకృష్ణారెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రద్ధాంజలి

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.21**

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకుడు,స్థానిక అధ్యక్షుడు స్వర్గీయ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మరణ వార్త తెలిసి మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వారి నివాసానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం రామకృష్ణారెడ్డి తల్లిదండ్రులు, సతీమణి మరియు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే,వారికి ధైర్యం చెబుతూ సానుభూతి తెలిపారు. "రామకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను"అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్షణమే పాఠశాల ఏర్పాటు చేయాలి

- కొండు బానే ష్, సిపిఐ తాండూర్, మండల కార్యదర్శి,
- జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రము,

**(దండే భూమన్న ప్రజాతీర్పు మంచిర్యాల) ఏప్రిల్ 21**



మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని బలహన్ పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల 2002 వరకు మర్రి చెట్టు కింద పాఠాలు చెప్పేవారు, అప్పుడే పాఠశాలను ఎత్తివేశారు , ఆ గ్రామంలో గిరిజన ఆదివాసి సుమారు 50 కుటుంబాలు నివసిస్తున్నాయి, గ్రామంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు 20 మంది ఉన్నప్పటికీ పాఠశాల లేకపోవడం చాలా బాధాకరం పిల్లలు చదువు కొరకు పడరాని పాట్లు పడుతున్నారని , 3 కిలోమీటర్ల దూరం లో ఉన్న రేచిని గ్రామానికి కాలినడకన వెళ్లి చదువుకోగా మరికొందరు తల్లిదండ్రులతో చేను పనులకు వెళుతున్నారు, పిల్లలు చదువులకు అష్ట కష్టాలు పడుతూ కాలినడకన వెళ్లి కొందరు విద్య సభ్యసించాల్సిన దుస్థితి ఏర్పడింది, ఇంటి నుంచి పసి మొగ్గలు బడికి వెళ్లింది మొదలు తిరిగి ఇంటికి చేరేవరకు ఆయా తల్లిదండ్రులకు ఆందోళన తప్పడం లేదు, ఈ సమస్యను ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను తక్షణమే పాఠశాల ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

# రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి

- రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

**(మదు, ప్రజాతీర్పు సూర్యాపేట) ఏప్రిల్ 21**




రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని ఒకవేళ మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించాలి 3% పర్సంటేజ్ చేయాలి తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాష్ట్ర రియల్ ఎస్టేట్ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు.తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు.మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఒకవేళ భూముల మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించాలి 3% పర్సెంట్ చేయాలి గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో 10000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదు అని చెబుతున్నారు.అవి కూడా ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం అమలు చేయాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు పదవేల రూపాయలు కట్టినవి అమలు చేయట్లేదని అన్నారు.142 సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఉన్నవి ఒక పది మాత్రమే సుమారు సొంత భవనాలు ఉన్నవి మిగతా అన్ని అద్దె భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి వాటన్నిటిని కూడా పరిశీలించి కొత్త భవనాలు స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి సబ్ రిజిస్టర్ కార్యాలయలు ఏర్పాటు చేసి సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం చూడాలి సూర్యాపేటలో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎనిమిది గుంటల స్థలం భూమి యజమానులు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రిజిస్ట్రేషన్ చేశారు. కావున దానికి నిధులు కేటాయించాలని సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.కొత్త భవనాలు ఏర్పాటు చేయాలి ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దేవత్ కిషన్ నాయక్.రాష్ట్ర కోశాధికారి పాల సైదులు,రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రావణ్ కుమార్,రాష్ట్ర సహాయ కార్యదర్శి కంభంపాటి అంజయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు అయితే గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ పట్టణ కార్యదర్శి గిరీశం పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న పట్టణ ఉపాధ్యక్షుడు పట్టేటీ కిరణ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య కిషోర్ కుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాలి

**ఏప్రిల్ 21 (ప్రజాతీర్పు)**

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అక్రెడిటేషన్ కమిటీ పై ఉంటుందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు,చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు గార్లపాటి కృష్ణారెడ్డి, జి.జయశంకర్,జి.వాసుదేవులు,సి హెచ్ సాంబశివారెడ్డి,ఖాజా అహ్మద్ ఫహీముద్దీన్, దాస్,కే.దైవాదీనం,వై.చంద్రశేఖర్ రెడ్డి కె.బజరంగ్ ప్రసాద్,ఎన్. బాలరాజు లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువ సమర్పించారు. నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి, సూర్యాపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ మల్లేశం,సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ప్రభుత్వం అనుమతి లేని బోర్ లారీ రెవిన్యూ ఆధీనంలో?

**చిగురుమామిడి, ఏప్రిల్ 21 (ప్రజాతీర్పు)**




మండలంలోని నవాబు పేట గ్రామానికి చెందిన బోయిని లక్ష్మి అనే మహిళా రైతు వ్యవసాయ భూమి సర్వే నంబర్ 735,736ఇ వ్యవసాయ భూమి పక్కన గల మరో రైతు కూతురు రవీందర్ రెడ్డి ప్రభుత్వ అనుమతులు లేకుండా గత వారం రోజులుగా వ్యవసాయ బావి తవ్వకం మొదలుపెట్టి సైడ్ బోర్లు వేయడానికి ఈ నెల 19 తారీఖు ఆదివారం రోజున బోరు లారీ తీసుకొచ్చి సంబంధిత శాఖ అనుమతి తీసుకోకుండా సైడ్ బోర్లు వేయించగా గమనించిన దళిత వర్గానికి చెందిన మహిళా రైతు లక్ష్మి సోమవారం చిగురుమామిడి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా తహశీల్దార్ ఎం రమేష్ ఆదేనుసారం మంగళవారం బావి తవ్వకాలు జరుపుతున్న వ్యవసాయ భూమి వద్దకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు,జిపిఓ శ్రీనివాస్ వెళ్లి పరిశీలించి రెవిన్యూ ఆధీనంలోకి తీసుకున్నారు.



## నైపుణ్యాభివృద్ధిపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలి

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజా తీర్పు, ఎండపల్లి), ఏప్రిల్ 21:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని నిరుద్యోగ యువతి, యువకులకు ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ మరియు స్వయం ఉపాధి పథకాలపై అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే విధంగా అధికారులంతా కృషి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారంలో భాగంగా మంగళవారం హైదరాబాద్ లో నిర్వహించిన జిల్లా స్థాయి అధికారుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో యువతకు నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి శాఖలో అమలవుతున్న శిక్షణ కార్యక్రమాలు, అర్హతలు, ఎంపిక విధానం, ఉపాధి అవకాశాలను యువతకు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు, బ్యాంకులు, విద్యాసంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు సమన్వయం తో యువతకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధిలో గతంలో శిక్షణ పొందిన యువత విజయాలను, వారికి కల్పించిన ప్లేస్మెంట్ అవకాశాలు యువతకు తెలియజేస్తూ,భవిష్యత్ నైపుణ్యాల పై ప్రత్యేక సదస్సు కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ సదస్సులోనే ఉత్సాహవంతులైన నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. అందిన దరఖాస్తులను వెంటనే డిజిటల్ డేటా బేస్ గా రూపొందించి తదనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ యువత,దివ్యాంగులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. అన్ని జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహించిన అనంతరం సమగ్ర నివేదికను నిర్దేశిత నమూనాలు ఈనెల 27 లోపు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

## కేదార్‌నాథ్ ఆలయంలో మొబైల్ ఫోన్లపై నిషేధం

కేదార్‌నాథ్ పవిత్రతను సంరక్షించేందుకు ఆలయ ప్రాంగణంలో మొబైల్ ఫోన్ల వాడకంపై నిషేధం విధించినట్టు ఆలయ అధికారులు మంగళవారం తెలిపారు. ఆలయం లోపలికి ఫోన్లు తీసుకురావడం, ఫొటోలు తీయడం, వీడియోలు, రీల్స్ రికార్డ్ చేయడంపై నిషేధం విధించారు. గుడిలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడానికి, యాత్రికులకు సజావుగా దర్శనం కలుగడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆలయ కమిటీ సభ్యుడు వినీత్ పోస్తి తెలిపారు.

# జల్ పల్లి లో మంచినీటి సంక్షోభం తీవ్రం

వెంటనే చర్యలు తీసుకోవాలి:ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

**(వైయాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్. 21**



మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్‌లో తీవ్రంగా నెలకొన్న మంచినీటి సమస్యపై మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పందించారు.ఈ సందర్భంగా జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు,మున్సిపల్ కమిషనర్ మరియు వాటర్ వర్క్స్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోందన్నారు. "99 రోజుల ప్రగతి పాలన" పేరుతో కార్యక్రమాలు చేపట్టినా, భూస్థాయిలో మాత్రం మార్పు కనిపించడం లేదని విమర్శించారు. జల్ పల్లి ప్రాంతంలో గత నెల రోజులుగా బస్తీల్లో నీటి సమస్య మరింత తీవ్రంగా మారిందని,ప్రజలు ప్రతిరోజూ తమ ఇబ్బందులను ఫోన్ ద్వారా తెలియజేస్తున్నారని తెలిపారు.సరైన సమయానికి నీటి సరఫరా లేకపోవడం, వారానికి ఒక్కసారైనా నీళ్లు రాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గతంలో నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా ఉండేదని, అవసరమైన పరిమాణంలో నీళ్లు అందించేవారని పేర్కొన్నారు.ప్రస్తుతం అయితే నీటి సరఫరా లేకపోయినా బిల్లులు మాత్రం వస్తుండటం ప్రజలపై అదనపు భారం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ప్రజలు వాటర్ ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. సమ్మర్ ప్రారంభానికి ముందే ప్రభుత్వం అప్రమత్తమై తగిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.నీటి కొరత ఉన్న ప్రాంతాలను వెంటనే గుర్తించి సమస్యలను పరిష్కరించాలని,అవసరమైతే నీటి సరఫరా పరిమాణాన్ని పెంచాలని సూచించారు.పాత బోర్లను మరమ్మత్తు చేసి మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని,కొత్త మోటార్లు ఏర్పాటు చేసి బస్తీల్లో కనీస నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు.అదేవిధంగా భోజగుట్ట రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, తుక్కు-- జల్ పల్లి నీటి లైన్లను విడదీసి సరఫరాను మెరుగుపరచాలని సూచించారు. హైదరాబాద్‌లో అమలు చేస్తున్న ఉచిత నీటి పథకాన్ని జల్ పల్లి వంటి పరిసర మున్సిపాలిటీల్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని అధికారులు భూస్థాయిలో పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో హెచ్ఎండబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్ కిషోర్,కాజా జోహార్ అలీ, డిప్యూటీ జనరల్ మేనేజర్ మహేశ్వరరావు, మేనేజర్ యాదయ్య, నాగుల శ్రీనివాస్, జల్ పల్లి డిప్యూటీ కమిషనర్. బి వెంకట్ రామ్ , డీఈ ఐషా సుల్తానా తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్

**మంథని, ఏప్రిల్-21( ప్రజా తీర్పు)**

రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు భరోసానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్, గంగాపురి, శ్రీపాద కాలనీ, అంగుళూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అలాగే సూరయ్యపల్లి, కాకర్లపల్లి, ఖానాపూర్, ఎక్లాస్ పూర్ కొనుగోలు కేంద్రాలను సర్పంచులు ప్రారంభించారు. అనంతరం లక్కెపూర్, తోట గోపయ్యపల్లి, గుమ్మునూర్, గాజులపల్లి, మైదుపల్లి కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జిల్లా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు.



నస్తూరుపల్లి లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు పెంటరి రాజేందర్, వంశీధర్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, పెంటరి రాజు, జంబోజు శ్రీమతి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు, నాయకులు పేరవేన లింగయ్య యాదవ్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, రైతులు, హమాలీ సంఘం నాయకులు, సంఘ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా బాటలో విద్యుత్ శాఖ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కారం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 21**

ఏప్రిల్ 21 రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అనంతారం గ్రామంలో "ప్రజా బాట"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలను పరిశీలించి,వినియోగదారుల వద్దకు వెళ్లి తక్కువ వోల్టేజ్,బిల్లులు,లూజ్ వైర్లు వంటి సమస్యలను తెలుసుకుని పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వొల్లల రజిత వెంకటేశం మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కారం పొందాలని సూచించారు. ఏఈ నగేష్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ నగేష్, లైన్ మెన్‌లు, హెల్పర్లు,రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో గార్మెంట్ నిర్మాణం

**మంథని, ఏప్రిల్ 21 (ప్రజాతీర్పు)**



మంథని మున్సిపాలిటి పరిధిలోని గంగాపురి ప్రభుత్వ పాఠశాల యువకులు అందరం కలిసికట్టుగా ముందుకు వచ్చి మైదానములో పెద్ద తుమ్మ చెట్లు పిచ్చి మొక్కలు గుంతలు ఉండడంతో ఊరి పెద్దల సహకారంతో ఈ పాఠశాలలో ఇంత పెద్ద మైదానాన్ని ఏర్పరచుకోవడం ఇప్పుడు ఈ మైదానంలో గార్మెంట్ సంస్థ వచ్చి ఇందులో నిర్మాణం చేయడం జరుగుతుంది. కానీ గత 2013 సంవత్సరంలో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీధర్ బాబు హయాంలో రైస్ గోదాంలు కట్టడానికి గత ప్రభుత్వం నిర్మాణం చేయడానికి శిలా ఫలకం వేసి భూమి పూజకు సిద్ధమవుగా గోదాములు నిర్మాణం చేసే సమయంలో గంగాపురి గ్రామ ప్రజలు క్రీడాకారులు అడ్డుకోవడంతో గత ప్రభుత్వం గోదాములను నిలిపివేశారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు 35 లక్షల డి ఎఫ్ టి నిధులను పాఠశాల కాంపౌండ్ వాల్ కి మంజూరు చేశారు. క్రీడా మైదానం ప్రక్కన ఆనుకొని ఆరు ఎకరాలపై చీల ఉండగా దీనిని కొంతమంది స్వలాభాల కోసం గంగాపురి పాఠశాల ప్రభుత్వ క్రీడ మైదానంలో రెండు ఎకరాలు గార్మెంట్ సంస్థను పాఠశాల క్రీడా మైదానంలో నిర్మాణం చేస్తున్నారు. గ్రామ ప్రజలు క్రీడాకారులు అడ్డుకొని గార్మెంట్ సంస్థను పాఠశాల మైదానంలో నిలిపివేయాలని ఎమ్మార్వో ని కోరారు. ఎమ్మార్వో స్పందించి మంత్రి శ్రీధర్ బాబు కలెక్టర్ చొరవతోనే ఈ గాల్మెంట్ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. గంగాపురి గ్రామ ప్రజలు గాల్మెంట్ సంస్థను నిలుపుదల చేయకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని గంగాపురి గ్రామ ప్రజలు, క్రీడాకారులు, యువకులు హెచ్చరించారు.

# మంథనిలో ఘనంగా శ్రీ జగద్గురు అది శంకరాచార్య జయంతి

## పట్టణ పురవీధుల గుండా స్వామి వారి ఊరేగింపు

**మంథని, ఏప్రిల్-21( ప్రజా తీర్పు)**

మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ ఆది శంకరాచార్య ఆలయంలో మంగళవారం శ్రీ ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం స్వామివారిని పట్టణ పురవీధుల్లో భక్తుల దర్శనార్థం ఊరేగించారు. భక్తులు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. అంగరంగ వైభవంగా జరిగిన స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు భజన చేస్తూ ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆప్నాయవర్ధిని నిర్వాహకులు వొజ్జల గణేష్ శర్మ, మహావాది శివ, నల్లగొండ శ్రీనివాస్, టక్కెగారి రాధాకృష్ణన్, మహావాది విజయకుమార్, జనగామ అక్షయ్, పల్లి ప్రహ్లద్, అవధానుల శ్రీనివాస్, వేద పాఠశాల విద్యార్థులతోపాటు ఆలయ నిర్వాహకులు లోకే రాధా కిషన్, లోకే మనోహర్, లోకే శరత్ ఆలయ పూజారి దహాగం రమేష్ శర్మ, రామడుగు సాయి శ్రీనివాస్ లు కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీ ఆది శంకరాచార్యుల చరిత్ర హిందూ భారతీయ ధర్మం మీద దాడి జరిగిన ప్రతిసారీ ధర్మం తన వైభవాన్ని మర్చిపోయిన ప్రతిసారీ పరమాత్ముడు అనేకమంది మహా పురుషులను ప్రేరేపణ చేసి, కొన్ని సందర్భాల్లో స్వయంగా తానే అవతరించి, ధర్మాన్ని కాపాడుతూ వస్తున్నాడు. సనాతన ధర్మాన్ని ఉద్ధరించడానికి 2524 సంవత్సరాల క్రితం క్రీస్తుపూర్వం 509 లో వైశాఖ శుద్ధ పంచమి రోజున కర్కాటక లగ్నమందు శివుడి జన్మ నక్షత్రమైన ఆరుద్రలో సూర్యుడు శని గురువు కుజుడు ఉచ్చ స్థితిలో ఉండగా దక్షిణ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో పూర్ణా నది ఒడ్డున ఉన్న కాలడి అనే గ్రామంలో కృష్ణ యజుర్వేద శాఖకు చెందిన నంబు తిరి అని బ్రాహ్మణ వంశంలోని ఆర్యాంబ శివ గురు అనే పుణ్య దంపతులకు శ్రీ ఆదిశంకరాచార్యుడు జన్మించారు. వేద ప్రమాణాన్ని నిలబెట్టడానికి ధర్మం పునః ప్రతిష్ట చేయడానికి పరమశివుని అంశతో శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యులు అవతరించారు. శంకరులు ఎనిమిది సంవత్సరాల వయస్సులోనే సన్యాసం స్వీకరించి "చతుర్వేదాలను, పన్నెండు సంవత్సరాల వయస్సులో ప్రస్థానత్రయాది భాష్యాలను రచించారు. వేదవేదాంతలను, తత్వశాస్త్రాన్ని మొదలైన ఇతర శాస్త్రాలను కంఠస్థం చేశారు. ఆ సమయంలో భారతదేశంలో బౌద్ధ, జైన మతాలు, నాస్తిక వాదం విపరీతంగా ప్రబలాయి.



ప్రజలంతా హిందూ ధర్మాన్ని వదిలి, నాస్తికం, చార్వాక మతాల వైపు నడవడం ప్రారంభించారు. దాదాపు 90 శాతం ప్రజలు సనాతన ధర్మాన్ని విడిచిచారు. ఆ సమయంలో శంకరాచార్యుల వారు జనులందరికీ సనాతన ధర్మ వైశిష్ట్యాన్ని, స్వధర్మాచరణను ప్రబోధిస్తూ అవైదిక మతాలను ఖండిస్తూ వారిని ఓడించి, వైదిక ధర్మంలోకి వారిని తీసుకువచ్చారు. ఆ చర్చల సమయంలో వచ్చిందే అద్వైత సిద్ధాంతం. యావత్ భారతదేశం పాదచారిగా పర్యటించి, హిందూ ధర్మాన్ని ప్రచారం చేశారు. ధర్మ సంస్థాపన చేశారు. శంకరాచార్యులు కనుక అవతరించి ఉండకపోతే హిందు అనేవాడు గాని, హిందూ ధర్మం కానీ మిగిలి ఉండేవికావు. ఇదంతా ఏ ఒక్క మానవ మాత్రునికీ సాధ్యం కాని పని. ఈయన కేవలం 32 సంవత్సరాలు మాత్రమే జీవించి క్రీస్తుపూర్వం 477 లో మహా నిర్యాణం చెందారు. తన 32 ఏళ్ళ జీవితకాలంలో అనేక రచనలు చేశారు. జీవుడు, దేవుడు, ఇద్దరూ ఒక్కటే, ఇద్దరికి బేధంలేదు అంటూ అద్వైత సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. ప్రస్థాన త్రయంగా చెప్పబడే భగవద్గీత, బ్రహ్మసూత్రాలు, కర్మ సిద్ధాంతాలకు బాష్యం రాశారు. అనేక స్తోత్రాలు అందించారు. శైవ, వైష్ణవ, శాక్తేయ, గాణాపత్య మొదలైన 6 మతాలను స్థాపించారు. కలియుగంలో ప్రజల్లో శౌచం తగ్గిపోయిందని, దేవాలయాల్లో ఉన్న దేవతా విగ్రహాల శక్తిని ఇటువంటి మానవ సమూహం తట్టుకోలేదని, దేవాతశక్తిని శ్రీ చక్రయంత్రాల్లోకి ప్రవేశపెట్టారు. ఆత్మతత్వాన్ని తెలుసుకొన్నవాడు, నేను జడత్వాన్ని కాను, చైతన్యాన్ని అని నిశ్చితమైన జ్ఞానం కలవాడు, అతడు చండాలుడైనా, బ్రాహ్మణుడైనా, అతనే నాకు గురువు. ఇది తథ్యము అంటూ శంకరాచార్యుల వారు ఎలుగెత్తిచాటారు.

అలా వచ్చిందే మనీషా పంచకం. ఘనంగా శ్రీ శంకరాచార్య జయంతి. హిందూ భారతీయ ధర్మం మీద దాడి జరిగిన ప్రతిసారీ, ధర్మం తన వైభవాన్ని మర్చిపోయిన ప్రతిసారీ పరమాత్ముడు అనేకమంది మహాపురుషులను ప్రేరేపణ చేసి, కొన్ని సందర్భాల్లో స్వయంగా తానే అవతరించి, ధర్మాన్ని కాపాడుతూ వస్తున్నాడు. శంకరులు ఎనిమిది సంవత్సరాల వయస్సులోనే సన్యాసం స్వీకరించి "చతుర్వేదాలను, పన్నెండు సంవత్సరాల వయస్సులో ప్రస్థానత్రయాది భాష్యాలను రచించారు. వేదవేదాంతలను, తత్వశాస్త్రాన్ని మొదలైన ఇతర శాస్త్రాలను కంఠస్థం చేసారు. ఆ సమయంలో భారతదేశంలో బౌద్ధ, జైన మతాలు, నాస్తిక వాదం విపరీతంగా ప్రబలాయి. ప్రజలంతా హిందూ ధర్మాన్ని వదిలి, నాస్తికం, చార్వాక మతాల వైపు నడవడం ప్రారంభించారు. జీవుడు, దేవుడు, ఇద్దరూ ఒక్కటే, ఇద్దరికి బేధంలేదు అంటూ అద్వైత సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. ప్రస్థాన త్రయంగా చెప్పబడే భగవద్గీత, బ్రహ్మసూత్రాలు, కర్మసిద్ధాంతాలకు బాష్యం రాశారు. అనేక స్తోత్రాలు అందించారు. శైవ, వైష్ణవ, శాక్తేయ, గాణాపత్య మొదలైన 6 మతాలను స్థాపించారు. కలియుగంలో ప్రజల్లో శౌచం తగ్గిపోయిందని, దేవాలయాల్లో ఉన్న దేవాత విగ్రహాల శక్తిని ఇటువంటి మానవసమూహం తట్టుకోలేదని, దేవాతశక్తిని శ్రీ చక్రయంత్రాల్లోకి ప్రవేశపెట్టారు. జ్ఞాన్మ మార్గాన్ని పునరుద్ధరించిన శంకరులు, కేవలం జ్ఞానభోధకే పరిమితం కాక, అనేకస్తోత్రాలు అందించారు. చాతుర్మఠాల పీఠముల స్థాపన వైదిక ధర్మాన్ని ఎప్పటికి ప్రచారం చేసే విధంగా భారతదేశం నాలుగు దిక్కుల నాలుగు వేదాలకు ప్రతీకగా నాలుగు పీఠములు నెలకొలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు రాగిజావ అందజేత

## 2 నెలలు రాగిజావ అందజేస్తానన్న సర్పంచ్ దాము

**హుస్నాబాద్, ఏప్రిల్ 21 (ప్రజాతీర్పు)**



అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో పనిచేసే ఉపాధి హామీ కూలీలకు రాగి జావా అందించే కార్యక్రమాన్ని మంగళవారం సర్పంచ్ పాంద్రాల దాము ఆధ్వర్యంలో ప్రారంభించారు. మొదటి రోజు రాగిజావ ఖర్చులను మజ్జిగ ప్రదీప్ భరించారు. ఇకనుంచి ఉపాధి హామీ పనులు ఎన్ని రోజులు జరిగినా కానీ ప్రతిరోజు ఉదయం రాగి జావా అందింస్తానని సర్పంచ్ పాంద్రాల దాము తెలియజేశారు. దానికి అయ్యే ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఎండలు మండిపోతున్నాయి కాబట్టి పనికి వచ్చేవారు తొందరగా అలసిపోతున్నారని అన్నారు. వారు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా రాగిజావ తాగాలని సూచించారు. అంతేకాకుండా ప్రతిరోజు ఉదయాన్నే చల్లని నీళ్లను కూడా తాన స్వంత ఖర్చులతో అందజేస్తున్నానని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫోటో క్యాప్చర్ విధానం వల్ల ఉపాధి హామీ కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ యాప్ ను తొలగించి మునుపటిలాగే పనులు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాచర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు మంద శ్రీనివాస్, గిరవేణి అనూష, బైరి శీను, రామస్వామి, పాములపర్తి రాజు, దండగుల సురేష్, వేముల లత, మాచర్ల బాలవ్వ, జానకి సంపత్, టెక్నికల్ అసిస్టెంట్ ఉమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, గ్రామ కార్యదర్శి నిర్మల, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు, పాల్గొన్నారు.



# అడవి బిడ్డల ఆచారం ఆనందాల హరివిల్లు

- గోగులపూడిలో ఘనంగా మామిడికాయ పండుగ
- ముఖ్య అతిథిగా హాజరైన ఐటిడిఏ పిఓ రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (ప్రజా తీర్పు )**

ప్రకృతిని ఆరాధించడం, సంప్రదాయాలను ప్రాణప్రదంగా కాపాడుకోవడం ఆదివాసీల ప్రత్యేకత. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గోగులపూడి గ్రామంలో సోమవారం నాడు ఆదిమ తెగకు చెందిన కొండరెడ్ల సాంప్రదాయ పండుగ మామిడికాయ పండుగ అత్యంత వైభవంగా జరిగింది. కనుమరుగవుతున్న అటవీ సంస్కృతికి అద్దం పడుతూ, డప్పు చప్పుళ్లు, కొండరెడ్ల నృత్యాల మధ్య గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ?ఈ వేడుకలకు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. గ్రామానికి చేరుకున్న పీఓకు కొండరెడ్లు తమ సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. గిరిజన ఆచారాల పట్ల ఆసక్తి కనబరిచిన పీఓ, కొండరెడ్ల జీవనశైలిని, వారి నమ్మకాలను అడిగి తెలుసుకున్నారు. పండుగలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది పీఓ రాహుల్ చేసిన నృత్యం. ఆదివాసీల డప్పుల దరువుకు అనుగుణంగా, కొండరెడ్లతో కలిసి ఆయన ఉత్సాహంగా నృత్యం చేశారు. ఒక ఉన్నతాధికారి తమతో కలిసి అడుగులు వేయడంతో గిరిజనులు ఆనందంతో పులకించిపోయారు. సంప్రదాయాలను గౌరవించడం ద్వారానే వాటిని సజీవంగా ఉంచగలమని ఈ సందర్భంగా పీఓ పేర్కొన్నారు. ?కొండరెడ్ల ఆచారం ప్రకారం అడవిలో లభించే మామిడికాయలను ఇష్టదైవానికి పూజలు నిర్వహించిన తర్వాతే వారు ఆరగిస్తారు. ఈ పండుగ ప్రకృతి పట్ల వారికి ఉన్న కృతజ్ఞతా భావాన్ని చాటి చెబుతుంది. ఈ కార్యక్రమంలో ఏపీఓ డేవిడ్ రాజు, కావడి గుండ్ల సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి మోతిలాల్, ఆదివాసీ కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి, గురుగుంట్ల బాబు రెడ్డి, పెద్దకాపు గొల్ల పోతిరెడ్డి, పిన్నపెద్ద జి.గంగిరెడ్డి, వెజ్జుడు కె. సోమిరెడ్డి, లంకె జి. మంగిరెడ్డి, ఉమ్మల దుర్గారెడ్డి గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివాసీల ఆచారాలు మట్టి మణుల వంటివి. ఆధునిక కాలంలోనూ తమ పూర్వీకుల పద్ధతులను వీడకుండా వారు జరుపుకుంటున్న ఇలాంటి పండుగలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు.

# త్వరలో ఈ-85!.. పెట్రోల్ స్థానంలో ఇథనాల్

దేశంలో త్వరలోనే పెట్రోల్, డీజిల్ కనుమరుగై ఆల్కహాల్ ఇంధనం అమల్లోకి రానుందా? దీనిపై కేంద్ర స్థాయిలో విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయా? అంటే అవుననే సమాధానం వస్తుంది. దేశంలో పెట్రోల్‌కు ప్రత్యామ్నాయం తీసుకురావాలని కేంద్రం భావిస్తున్నది. ఈ మేరకు చకచకా ఏర్పాట్లు చేస్తున్నది. కొత్త విధానం కనుక అమలైతే త్వరలోనే కార్లు, ఇతర వాహనాలు ఆల్కహాల్ ఇంధనంపై నడుస్తాయి. పెట్రోల్‌లో 20 శాతం ఉండే ఈ-20 ఇథనాల్‌కు స్వస్తి పలికే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో యుద్ధంతో అంతర్జాతీయంగా ఇంధన కొరత ఏర్పడిన క్రమంలో దాని దుష్ప్రభావాలను భారత్ సైతం ఎదుర్కొంది. ఇకపై భారత్ ఎక్కువగా ఎగుమతులపై ఆధారపడకూడదని భావించి ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టి పెట్టింది. అందులో భాగంగా, త్వరలోనే ఆల్కహాల్‌తో కూడిన ఇంధనాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తున్నది. దీని కోసం 85 శాతం ఇథనాల్, 15 శాతం పెట్రోల్ మిశ్రమంతో కూడిన ఈ-85ను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి ప్రభుత్వం ముసాయిదా నిబంధనలను జారీ చేయడానికి సిద్ధపడుతున్నట్టు సమాచారం. పెట్రోల్ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి ఇదే మంచి ప్రత్యామ్నాయమని భారత్ భావిస్తున్నది. 2016లోనే రూపొందిన ఈ ప్రణాళిక త్వరలోనే అమలులోకి తెచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇథనాల్ 85 (ఈ-85)కు సంబంధించిన ముసాయిదా నిబంధనలను ప్రభుత్వం త్వరలోనే విడుదల చేస్తుంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020